# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 277, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -07 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## రిజర్వేషన్ల పేరుతో దేశ ప్రజలను మళ్లీ విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర



2లో

- కాంగ్రెస్‌ను మోదీ చీల్చి చెండాడారు
- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను కాంగ్రెస్ నేతలు జీవితాంతం అవమానించారని అన్నారు ప్రధాని మోదీ.
- ఎలాంటి గొడవలు లేకుండా దేశం లోని పేదలకు తమ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు మోదీ
- ఇప్పుడు జై భీమ్ నినాదాలతో కపటనాటకాలు ఆడుతున్నారని అన్నారు

న్యూఢిల్లీ : రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యావాద తీర్మానంలో మాట్లాడారు ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్‌ను మోదీ చీల్చి చెండాడారు. రిజర్వేషన్ల పేరుతో దేశ ప్రజలను మళ్లీ విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్నారు.

## ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ భేటీ

సమావేశం వివరాలు మీడియాకు తెలిపిన మంత్రి పార్థసారథి

రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్

రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్

# 'తల్లికి వందనం'.. డేట్ ఫిక్స్ చేసిన చంద్రబాబు

### అటు మంత్రులు.. ఇటు అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

21 అంశాలను ఏపీ కేబినెట్ ఆమోదించింది.

- వచ్చే విద్యా ఏడాది నుంచి తల్లికి వందనం అమలుకు సిద్ధమవ్వాలి
- ఏప్రిల్‌లో మత్స్యకార భరోసాపై దృష్టి పెట్టాలన్నారు సీఎం చంద్రబాబు
- విద్యా ఏడాది ప్రారంభమయ్యేలోపే డీఎస్సీ పోస్టుల భర్తీ చేయాలి
- నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి



వివరాలు 2లో..

అమరావతి : తాజాగా నిర్వహించిన మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో మహిళలు..ముఖ్యంగా విద్యార్థుల తల్లులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న - తల్లికి వందనం - పై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎంతమంది తల్లులు ఈ పథకం కింద అర్హులు? అనే విషయాలపై అధికారుల నుంచివివరాలు తెప్పించుకుని పరిశీలించారు. ఈ పథకం కోసం తల్లులు ఎదురు చూస్తున్నారని.. పలువురు మంత్రులు చెప్పినట్టు తెలిసింది. ఈ పథకాన్ని అమలు మిగతా..2లో

## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు: జై శంకర్



2

అక్రమ వలసదారులను భారత్ కు తిప్పి పంపిన అమెరికా

రాజ్యసభలో ప్రకటన చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి

2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వెల్లడి

## ప్రకంపనలు పుట్టిస్తున్న చైనా ఏఐ డీప్ సీక్.. దక్షిణకొరియా నిషేధం




2

పెను ప్రకంపనలు పుట్టిస్తున్న డీప్ సీక్

కంప్యూటర్లు, డివైజ్ లలోని సమాచారాన్ని చైనా టెలికాం సంస్థకు చేరవేస్తోందని ఆరోపణలు

డీప్ సీక్ పై ఇప్పటికే నిషేధం విధించిన ఆస్ట్రేలియా, ఇటలీ, తైవాన

## భారత అక్రమ వలసదారుల తరలింపుపై అమెరికా స్పందన



2

104 మందిని ఎయిర్ ఫోర్స్ విమానంలో భారత్ కు డిపోర్ట్ చేసిన అమెరికా

దేశ భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడం అవసరమన్న అమెరికా

అది తమ దేశ విధానమని స్పష్టీకరణ

# సీఎం రేవంత్ రెడ్డికి ఝలక్? జంపింగ్ ఎమ్మెల్యేల యూటర్న్

హైదరాబాద్ : తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు సంచలన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మాజీ మంత్రి దానం నాగేందర్ ఇంట్లో సమావేశమైన పది మంది ఎమ్మెల్యేలు.. సుప్రీంకోర్టు నోటీసులు, అసెంబ్లీ సెక్రటరీ జారీ చేసిన షోకాజ్ నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. అనర్హత వేటు పడేలా బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడి చేయడం, కోర్టు తీర్పుపై ఆందోళన, మిగిలిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసిరాకపోవడం వల్ల వలస ఎమ్మెల్యేలు అంతా తిరుగుటపాకు సిద్ధమవ్వాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. 13 నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పరాజయం పాలవడం, ఆ తర్వాత కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ చేతిని అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ పది మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ న్యాయపోరాటం చేస్తోంది. గతంలో వీరిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. మిగతా..2లో



## లక్షల ఉద్యోగాలు తప్పక ఇస్తాం.. ఎన్నికల హామీ నిలబెట్టుకుంటాం: మంత్రి లోకేశ్



2లో

- రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించనున్నారు
- తమ ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు
- కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన మిగతా..2లో

## తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్.. నిధుల విడుదలకు ఆమోదం



2

హైదరాబాద్ : జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టు బడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన మిగతా..2లో

## కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని కలిశాం: కేటీఆర్



2

- ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్
- యూజీసీ నిబంధనలను మార్చడంపై అభ్యంతరాలను ధర్మేంద్ర ప్రధాన్ కు తెలియజేశామని వెల్లడి
- రాష్ట్ర ప్రజలు ఉప ఎన్నికలు కోరుకుంటున్నారని వ్యాఖ్య

# నాణేనికి రెండో వైపు ప్రజలకు వివరించాలని మీడియా ముందుకు వచ్చాను: జగన్

### చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమేనని అప్పుడే చెప్పా: జగన్

- తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ ప్రెస్ మీట్
- సంపద సృష్టి చంద్రబాబు జేబులోనే జరిగిందన్న జగన్
- కేజ్రీవాల్ చేయలేని పని చంద్రబాబు చేసి చూపించారని ఎద్దేవా
- గ్రామాల్లో బెల్ట్ షాపులకు వేలం పాట నిర్వహించారని ఆరోపణ
- చంద్రబాబు అబద్ధాలు, మోసాలను ప్రజలకు వివరిస్తామన్న మాజీ సీఎం



2లో

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తయిందని మాజీ ముఖ్యమంత్రి జగన్ గుర్తుచేశారు. ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రభుత్వం చెప్పుకుంటున్న గొప్పలకు సంబంధించి నాణేనికి రెండో వైపు ప్రజలకు వివరించాలని మీడియా ముందుకు వచ్చినట్లు వివరించారు.

## తెలంగాణ కుంభమేళా.. మినీ మేడారం జాతరకు వేళాయే..



2లో

ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది.

గద్దెకి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు

మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు

# రిజర్వేషన్ల పేరుతో దేశ ప్రజలను మళ్లీ విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర

మొదటి పేజి తరువాయి

ఎలాంటి గొడవలు లేకుండా దేశం లోని పేదలకు తమ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు మోదీ. రాజ్యాంగ నిర్మాల అంబేద్కర్‌ను కాంగ్రెస్ నేతలు జీవితాంతం అవమానించారని అన్నారు ప్రధాని మోదీ. అంబేద్కర్ పేరు వింటే కాంగ్రెస్ నేతలకు చిరాకని , అందుకే ఆయనకు భారతరత్న ఇవ్వలేదన్నారు. ఇప్పుడు జై భీమ్ నినాదాలతో కపటనాటకాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నుంచి సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు అని, ఎందుకంటే ఇది వారి ఆలోచన, అవగాహనకు మించినదని మోదీ అన్నారు. కాంగ్రెస్ లాంటి పెద్ద పార్టీ ఒక కుటుంబానికి అంకితం అయిందని, అటువంటి పరిస్థితిలో అందరి మద్దతు, అందరి అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమేనని, దేశ ప్రజలు మూడోసారి తమకు అవకాశం ఇచ్చారన్నారు. తమకు దేశమే అన్నింటికన్నా ముఖ్యం అని అన్నారు. మా విధానాలు, కార్యక్రమాలలో నిరంతరం దేశానికి సేవ చేయడానికి ప్రయత్నించామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో ప్రతిదానిలోనూ బుజ్జగింపు ఉండేదని, ప్రతిదానిలోనూ బుజ్జగింపు రాజకీయాలు ఉన్నాయని విమర్శించారు. మా ప్రభుత్వం ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం ద్వారా దళిత, గిరిజన సమాజ గౌరవం, భద్రత పట్ల తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. నేడు, కులతత్వ విషాన్ని వ్యాప్తి చేయడానికి చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని, మూడు దశాబ్దాలుగా ఉభయ సభలకు చెందిన OBC ఎంపీలు OBC కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే ఉన్నారన్నారని, కానీ అది తిరస్కరణకు గురవుతుందన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం తాము ఒక ప్రణాళికను రూపొందించడమే కాకుండా దానిని క్షేత్రస్థాయిలో కూడా అమలు చేశామని ప్రధాని మోదీ అన్నారు. లింగమార్పిడి సమాజం హక్కులకు సంబంధించి, దానికి చట్టపరమైన రూపం ఇవ్వడానికి ప్రయత్నించామని వివరించారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో మహిళా శక్తి సహకారాన్ని ఎవరూ కాదనలేరన్నారు.

# ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఉండేదని, ఇప్పుడు కేంద్రం పాలసీలకు తగినట్టు ఏపీ రాజధాని అమరావతిలో అలాంటి సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామికవేత్తలను ఆదుకునేలా ఎంఎస్ఎంఈ విధానంలో మార్పు లకు ఆమోదం లభించిందని తెలిపారు. విద్యుత్ సహా పలు విభాగాల్లో ఇండస్ట్రియలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించినట్టు వివరించారు. "కోరమాండల్ సంస్థ కోరిన రాయితీ అంశా నికి ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం లభించింది. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రైతులకు పరిహారంపైనా నిర్ణయం తీసు కున్నాం. బాధిత రైతులకు ఎకరానికి రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయి ంచింది. రాష్ట్రంలో రిజి స్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్ పెడుతున్నాం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేస్తాం. పేదలకు ఇళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. కూటమి ప్రభు త్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాం. పోలవరం నిర్వాసితుల ఇళ్లు త్వరగా పూర్తి చేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదేశించారు. విద్యుత్ భారం ప్రజలపై పడకూడదని సీఎం చెప్పారు" అని మంత్రి పార్థసారథి వివరించారు.

# అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు: జై శంకర్

న్యూఢిల్లీ : అమెరికా ప్రభుత్వం భారత్ కు అక్రమ వలసదారులను ప్రత్యేక విమానంలో తిప్పి పంపిన నేపథ్యంలో, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ నేడు రాజ్యసభలో ప్రకటన చేశారు. అక్రమ వలసదారుల తరలింపు అనేది కొత్తేమీ కాదని అన్నారు. చాలా ఏళ్ల నుంచి దేశ బహిష్కరణలు జరుగుతున్నాయని, 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు చూస్తూనే ఉన్నామని తెలిపారు. ఇలాంటి బహిష్కరణల సమయంలో కొందరు ప్రాణాలు కోల్పోతుంటారని వివరించారు. అక్రమ వలసలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉందని జై శంకర్ స్పష్టం చేశారు. ఒక్క భారత్ అనే కాకుండా... అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోందని వెల్లడించారు. తమ దేశస్థులు చట్టవిరుద్ధంగా విదేశాల్లో ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

# ప్రకంపనలు పుట్టిస్తున్న చైనా ఏఐ డీప్ సీక్.. దక్షిణకొరియా నిషేధం

న్యూఢిల్లీ : ఏఐ రంగంలో చైనాకు చెందిన చాట్ బాట్ డీప్ సీక్ పెను ప్రకంపనలు పుట్టిస్తోంది. దీని వినియోగంపై ఇప్పటికే పలు దేశాలు నిషేధం విధించాయి. తాజాగా దక్షిణకొరియా కూడా దీనిపై నిషేధం విధించింది. దక్షిణకొరియా రక్షణ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు దీనిపై స్పందిస్తూ... డీప్ సీక్ వినియోగంపై పలు దేశాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని... తాము కూడా దాన్ని నిషేధించాలని నిర్ణయించుకున్నామని తెలిపాయి. ఇంటెలిజెన్స్ అధికారులు దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాయి. చైనా ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీతో డీప్ సీక్ కు సంబంధాలు ఉన్నాయని... కంప్యూటర్ కోడ్ ద్వారా యూజర్లకు చెందిన లాగిన్ సమాచారాన్ని ఆ టెలికాం సంస్థకు డీప్ సీక్ చేరవేస్తోందని పరిశోధకులు చెపుతున్నారు. కెనడాకు చెందిన ఫీరుట్ సెక్యూరిటీ సంస్థ దీన్ని గుర్తించి అసోసియేట్ ప్రెస్ వార్తా సంస్థతో పంచుకుంది. ఆ తర్వాత డీప్ సీక్ కు సంబంధించిన వివరాలను స్వతంత్ర కంప్యూటర్ నిపుణులు ధ్రువీకరించారు. ఈ ఆరోపణలలో డీప్ సీక్ కానీ, చైనా మొబైల్ సంస్థ కానీ స్పందించలేదు. ఇప్పటికే డీప్ సీక్ ను ఇటలీ, ఆస్ట్రేలియా, తైవాన్ దేశాలు నిషేధం విధించాయి. ప్రభుత్వ కంప్యూటర్లు, డివైజ్ లలో డీప్ సీక్ ను వాడటంపై ఆస్ట్రేలియా నిషేధం విధించింది. అయితే, వ్యక్తిగత డివైజులపై మాత్రం నిషేధం విధించలేదు. డీప్ సీక్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తైవాన్ కూడా ఇదే తరహా ఆదేశాలు జారీ చేసింది. దేశంలో చాట్ బాట్ ను నిషేధిస్తున్నట్టు ఇటలీ డేటా ప్రొటెక్షన్ అథారిటీ వెల్లడించింది.

# తెలంగాణ కుంభమేళా.. మినీ మేడారం జాతరకు వేళాయే..



హైదరాబాద్ : ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళా అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళ్లల్లో డోలీలతో కొలుపును నిర్వహిస్తారు. అదే విధంగా కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ జాతరను పురస్కరించుకుని మండమెలిగె పండుగను నిర్వహించారు. అలాగే పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారంలోని మినీ మేడారం జాతరకు రూ.32 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు. మినీ మేడారం జాతరకు వచ్చే భక్తుల కోసం మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, రవాణా, భద్రతా ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. భక్తుల రాకతో మినీ మేడారం జాతర జరిగేప పరిసరాలు కిటకిటలాడుతుంటాయి. గద్దెల ముందు భక్తులు పొర్లు దండాలు పెట్టి బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.

# 'తల్లికి వందనం'.. డేట్ ఫిక్స్ చేసిన చంద్రబాబు ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



చేయాలనితనకు కూడా ఉందని కానీ. ఆర్థిక పరిస్థితులు సహకరించడం లేదన్న విషయాన్ని మహిళలకు వివరించాలని చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు. అయితే.. ఇప్పటికి ప్పుడు కాకుండా.. 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. అయితే.. డేట్ ఎప్పుడనేది కూడా ఇంపార్టెంటేనని.. మహిళా మంత్రులు ప్రస్తావించారు. వచ్చే విద్యాసంవత్సరం జూన్ నుంచి ప్రారంభమవుతుందని.. చంద్రబాబు తెలిపారు. దీనిని బట్టి.. జూన్ లేదా జూలై నుంచి మాతృవందనం పథకాన్ని అమలు చేస్తే బాగుంటుందని చంద్రబాబు నిర్ణయించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి.. గత రెండు వారాల కిందట తాను మీడియాతో మాట్లాడుతూ.. చేసిన ప్రకటనను ప్రస్తావించారు. మాతృవందనం పథకం కింద రూ.12 వేలు ఇస్తామని తాను చెప్పానని.. దీనిపై ఎక్కడా ఎలాంటి వ్యతిరేకత రాలేదని.. కాబట్టి రూ.12 వేలు ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించారు. కానీ, దీనికి చంద్రబాబు విభేదించారు. ఎన్నికలకు ముందు.. రూ.15 వేలు ఇస్తామని చెప్పామని ఎన్నికష్టాలు వచ్చినా.. ఆ మాటను నిలబెట్టుకుం దామని ఈ విషయంలో రాజీ పడితే.. ప్రతిపక్షాలకు ఆయుధాలు ఇచ్చినట్టు అవుతుందన్నారు. అంతేకాకుండా.. మహిళలు కూడా ఆశ పెట్టుకున్న నేపథ్యంలో అలా చేయడం సరికాదని.. కొన్నిరోజులు ఆలస్యమైనా.. చెప్పిన మాట ప్రకారం.. మహిళలకు రూ.15 వేల చొప్పున ఇద్దమని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో అటు మంత్రులు.. ఇటు అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. కేబినెట్ భేటీ తర్వాత మంత్రులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఐదు కీలక సూచనలు చేశారు. వచ్చే మూడు నెలల పాటు జనంలోకి వెళ్లాలి. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. గేర్ మార్చి.. శాఖల పరంగా పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. ఇక అధికారులకు సైతం కీలక ఆదేశాలు ఇచ్చారు. వచ్చే విద్యా ఏడాది నుంచి తల్లికి వందనం అమలుకు సిద్ధమవ్వాలన్నారు. వచ్చే విద్యా ఏడాది ప్రారంభమయ్యేలోపే డీఎస్సీ పోస్టుల భర్తీ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ విధివిధానాలు రూపొంచించాలన్నారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని.. అలాగే ఏప్రిల్‌లో మత్స్యకార భరోసాపై దృష్టి పెట్టాలన్నారు సీఎం చంద్రబాబు. పనితీరు ఆధారంగా మంత్రులకు ర్యాంకులు కూడా ఇచ్చారు. గేర్ మార్చాలి.. మంత్రులు ప్రజల్లోనే ఉండాలని చంద్రబాబు అంటున్నారు.

**మంత్రులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు..**

-వచ్చే మూడు నెలల పాటు మంత్రులు జనంలోకి వెళ్లాలి
-ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి
-ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు బాధ్యత తీసుకోవాలి
-మంత్రులు గేర్ మార్చాలి.. పనితీరు మెరుగుపడాలి
-పెట్టుబడులను పర్యవేక్షిస్తూ ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాలి

# సీఎం రేవంత్ రెడ్డికి ఝలక్? జంపింగ్ ఎమ్మెల్యేల యూటర్న్

మొదటి పేజి తరువాయి

ఈ గడువు కాలం తీరిపోయినా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నెల 10న ఈ పిటిషన్ పై విచారణ జరగనుండటంతో ఎమ్మెల్యేల్లో గుబులు రేగుతోందని అంటున్నారు. బీఆర్ఎస్ చర్యల వల్ల తమపై అనర్హత వేటు పడుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు ఎదుర్కోవడం కష్టమని మెజార్టీ ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి దానం నాగేందర్ వంటివారు కాంగ్రెస్ పై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు. తన ఇంట్లో కేసీఆర్ ఫొటో ఉంటే అభ్యంతరమేంటని ఈ మధ్యే ఆయన చేసిన వ్యాఖ్యలు అనేక అనుమానాలకు దారితీశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉందనే ఆలోచనతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు పునరాలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. దానం ఇంట్లో సమావేశమైన ఎమ్మెల్యేల్లో కొందరు ఈ ప్రతిపాదన తెచ్చినట్లు చెబుతున్నారు. పార్టీ మారినా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ క్యాడరుతో సఖ్యత ఏర్పడకపోవడం, బీఆర్ఎస్ శ్రేణులు శత్రువుల్లా చూడటం వల్ల తాము రాజకీయంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఎక్కువ మంది ఎమ్మెల్యేలు అభిప్రాయపడినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ గులాబీ కండువాలు కప్పుకునేందుకు సామూహికంగా నిర్ణయం తీసుకుందామని కొందరు ప్రతిపాదించినట్లు సమాచారం. ఇదే జరిగితే సీఎం రేవంత్ రెడ్డికి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లేనంటున్నారు. పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశం కావడం, తనను నమ్మి పార్టీలోకి వచ్చిన పది మందిని కాపాడుకోలేని పరిస్థితి వస్తే రాష్ట్ర రాజకీయాల్లో భారీ కుదుపు చోటుచేసుకునే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు జంపింగ్ ఎమ్మెల్యేలు తిరుగుటపా ఆలోచనల వల్లే సీఎం అధ్యక్షతన జరిగిన సీఎల్పీ సమావేశానికి వెళ్లకూడదని నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

# లక్షల ఉద్యోగాలు తప్పక ఇస్తాం.. ఎన్నికల హామీ నిలబెట్టుకుంటాం: మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించానన్నారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించామని, విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీసినట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తామని అన్నారు. ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశామని, గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు భారీగా తగ్గారని మంత్రి లోకేష్ అన్నారు. ఐదేళ్లలో పాఠశాలల్లో చదివే విద్యార్థులు 45 లక్షల నుంచి 32 లక్షలకు తగ్గినట్లు లోమీడియాకేశ్ కు వివరించారు.

తెలంగాణ 'టాస్' పరీక్షల ఫీజు గడువు ఫిబ్రవరి 13 వరకు పెంపు

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) పరిధిలో ఏప్రిల్ నెలలో పది, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు చెల్లించవల్సిన ఫీజు గడువును పొడిగిస్తూ ప్రకటన జారీ చేసింది. తాజా ప్రకటన మేరకు రూ.50 ఆలస్య రుసుంతో ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని టాస్ సంచాలకుడు పీవీ శ్రీహరి ఓ ప్రటకనలో తెలిపారు. తత్కాల్ కింద ఫిబ్రవరి 11 నుంచి 13వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

# తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్.. నిధుల విడుదలకు ఆమోదం

మొదటి పేజి తరువాయి

రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదు పాయాల అప్ గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటిం చాలని మంత్రి అధి.కారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివర ణాత్మక ప్రాజెక్టు నివేది కలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# భారత అక్రమ వలసదారుల తరలింపుపై అమెరికా స్పందన




న్యూఢిల్లీ : అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారత వలసదారులను ఆ దేశం వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. మన దేశానికి చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన యూఎస్ ఎయిర్ ఫోర్స్ విమానం సీ-17 నిన్న మధ్యాహ్నం అమృత్ సర్ కు చేరుకుంది. మరోవైపు వలసదారులకు క్రిమినల్స్ మాదిరి సంకెళ్లు వేసి తరలించారనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ అంశం ఈరోజు పార్లమెంట్ సమావేశాలను కూడా కుదిపేసింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై అమెరికా స్పందించింది. ఢిల్లీలోని యూఎస్ దౌత్య కార్యాలయ ప్రతినిధి మాట్లాడుతూ... తమ దేశం, ప్రజల భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను కఠినంగా అమలు చేయడం అత్యవసరమని చెప్పారు. అది తమ దేశ విధానమని అన్నారు. విమానంలో వలసదారుల ప్రయాణం గురించి ఇంతకు మించి ఏమీ మాట్లాడలేమని చెప్పారు. మరోవైపు, ఈ అంశంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పార్లమెంట్ లో ప్రకటన చేశారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా డిపోర్ట్ చేస్తోందని అన్నారు. 2012లో ఈ సంఖ్య 530గా ఉందని... ఇప్పుడు 2 వేలకు పైగా ఉందని చెప్పారు.

# కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని కలిశాం: కేటీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఆయన పలువురు నేతలను కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిశామని... యూజీసీ నిబంధనలను మార్చడంపై తమ అభ్యంతరాలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తమ అభిప్రాయాలను యూజీసీకి కూడా తెలిపామని చెప్పారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయించిన నేతలకు సుప్రీంకోర్టు ఆదేశాలతో నోటీసులు జారీ అయ్యాయని... వారిపై అనర్హత వేటు పడాల్సిందేనని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు బయల్దేరుతామని తెలిపారు.

# నాణేనికి రెండో వైపు ప్రజలకు వివరించాలని మీడియా ముందుకు వచ్చాను: జగన్

మొదటి పేజి తరువాయి



ఎన్నికల సమయంలో సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే తన లక్ష్యమంటూ చంద్రబాబు ప్రచారం చేశారని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో సంపద సృష్టి నిజమేనని, అయితే అది చంద్రబాబు జేబులోనే జరిగిందని జగన్ తీవ్రంగా మండిపడ్డారు. ఢిల్లీలో కేజ్రీవాల్ చేయలేని పనిని ఏపీలో చంద్రబాబు విజయవంతంగా చేసి చూపించారని ఎద్దేవా చేశారు. మద్యం షాపులను ప్రైవేటీకరించే ప్రయత్నం చేసి కేజ్రీవాల్ జైలుకు వెళ్లారని చెప్పారు. అయితే, చంద్రబాబు మాత్రం కేంద్ర ప్రభుత్వాన్ని మేనేజ్ చేసి ఏపీలో మద్యం షాపులను విజయవంతంగా ప్రైవేటీకరించారని ఆరోపించారు. మద్యం షాపులకు టెండర్లు లేవు, లాటరీ విధానంలో తమ కార్యకర్తలకు కట్టబెట్టారని చెప్పారు. పోలీసుల సాయంతో మిగతా వాళ్లను బెదిరించి మద్యం షాపులన్నీ తమ కార్యకర్తలకే దక్కేట్లుగా చంద్రబాబు ప్రభుత్వం చక్రం తిప్పిందని ఆరోపించారు. మద్యం షాపుల కేటాయింపుల సందర్భంగా బెదిరింపులు, కిడ్నాప్ లు జరగడం జనం చూస్తూనే ఉన్నారని చెప్పారు. గ్రామాల్లో బెల్ట్ షాపులకు వేలం పాడడం తెలిసిందేనని, వేలంలో ఎక్కువ మొత్తం పాడిన వారికి బెల్ట్ షాపులు పెట్టుకోడానికి అనధికారికంగా అనుమతిచ్చారని విమర్శించారు. ఇలా బెల్ట్ షాపులు పెట్టుకున్న వారు ఎంఆర్పీ కన్నా ఎక్కువ రేటుకు అమ్మడం మన కళ్ల ముందే జరుగుతోందని జగన్ తెలిపారు. మద్యం షాపులు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటే ఈ సొమ్మంతా ప్రభుత్వ ఖజానాకే చేరేదన్నారు.

కాంట్రాక్టులలో నీకింత, నాకింత..

ప్రభుత్వం చేపట్టే పనులకు టెండర్లు పిలిచి, పనులు పూర్తయ్యాక కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించే పద్ధతికి కూటమి సర్కారు ప్రభుత్వం స్వస్తి పలికిందని జగన్ ఆరోపించారు. మొబిలైజేషన్ పేరుతో కాంట్రాక్టర్ కు ముందే చెల్లింపులు జరిపే పద్ధతి తెచ్చారని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పనులు ఇంకా ప్రారంభించకున్నా సరే కాంట్రాక్టులో పది శాతం చెల్లింపులు చేస్తోందని, అందులో 2 శాతం నీకు, 8 శాతం మాకు అంటూ ప్రభుత్వంలోని పెద్దలు పంచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విధంగా కాంట్రాక్టులలో నీకింత, నాకింత పద్ధతి కొనసాగుతోందన్నారు. వీటన్నింటితో రాష్ట్రంలో సంపద సృష్టి జరగడం కాదు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం ఆవిరవుతోందని జగన్ మండిపడ్డారు. ఇవన్నీ చూసి భరించలేక ఎవరన్నా నిలదీసే ప్రయత్నం చేస్తే రెడ్ బుక్ రాజ్యాంగంతో వేధిస్తున్నారని, హామీల గురించి అడిగిన వారిని వెటకారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ఇసుక అమ్మకంలో స్కాం..

వైసీపీ ప్రభుత్వ హయాంలో కంటే రెట్టింపు రేట్లకు ఇసుక అమ్ముతున్నారని జగన్ ఆరోపించారు. ఇసుక, మద్యం, ఫ్లై యాష్.. ఇలా అన్నీ మాఫియాలేనని విమర్శించారు. ప్రతీ నియోజకవర్గంలో, మండలంలో, గ్రామంలో పేకాట క్లబ్‌లు నడిపిస్తున్నారని చెప్పారు. ఇవన్నీ పెదబాబు, చిన్నబాబు ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంలో పెదబాబుకు ఇంత, చినబాబుకు ఇంత, దత్తపుత్రుడికి ఇంత అనే వ్యవహారం నడుస్తోందని చెప్పుకొచ్చారు.

బాబు ష్యూరిటీ, మోసానికి గ్యారంటీగా..

ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రజలకు సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలు ఇచ్చారని, ఇంటింటికీ బాండ్లు పంచారని జగన్ గుర్తుచేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే చొక్కా పట్టుకోండని ధీమాగా చెప్పారని అన్నారు. తొమ్మిది నెలల పాలన తర్వాత ఎన్ని హామీలు అమలయ్యాయి, ఆ మేనిఫెస్టో ఏమైందని నిలదీశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అన్న టీడీపీ ఎన్నికల నినాదం ఇప్పుడు 'బాబు ష్యూరిటీ మోసానికి గ్యారెంటీ' గా మారిందని జగన్ వ్యాఖ్యానించారు. మరి ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలని జగన్ నిలదీశారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబును నమ్మొద్దని ప్రజలకు ఎంతగానో విజ్ఞప్తి చేశానని, చంద్రబాబును నమ్మడమంటే పులి నోట్లో తలపెట్టడమేనని చెప్పినట్లు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని చెప్పినట్లు గుర్తుచేశారు. గురువారం ఉదయం జగన్ మీడియా ముందుకు వచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో ఒక్క సంవత్సరం జరిగిన ఒడిదుడుకులను తీసుకుని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేశారని చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలలలోనే ఏపీలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. అప్పులు చేయడంలో చంద్రబాబు సర్కారు అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని విమర్శించారు. ఈ తొమ్మిది నెలల కాలానికి బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80 వేల కోట్లని జగన్ వివరించారు. అమరావతి పేరుతో రూ.52 వేల కోట్లు, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా రూ.8 వేల కోట్లు, ఏపీఎండీసీ ద్వారా రూ. 5 వేల కోట్లు.. మొత్తంగా రూ. 1.45 లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. మరి ఇన్ని అప్పులు చేసిన ప్రభుత్వం ఎన్ని బటన్ లు నొక్కిందని, ఎంతమంది పేదలకు డబ్బు పంచిందని జగన్ నిలదీశారు.

వైసీపీ ప్రభుత్వ పథకాలకు బ్రేక్

తమ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మత్స్యకార భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, జగనన్న చేదోడు, లా నేస్తం, రైతు భరోసా, వసతి దీవెన తదితర పథకాలకు కూటమి సర్కారు మంగళం పాడిందని జగన్ ఆరోపించారు. ఆ పథకాలను నిలిపివేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక వలంటీర్లను ఎలా మోసం చేసిందో చూశామని, కొత్తగా ఉద్యోగాలు కల్పించలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.6 లక్షల మంది వలంటీర్లతోపాటు బెవరేజెస్ లోని 18 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. పీఆర్సీ చైర్మన్ తో బలవంతంగా రాజీనామా చేయించిన చంద్రబాబు సర్కారు.. ఐఆర్ పేరుతో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా మూడు డీఏలు పెండింగ్ లోనే ఉన్నాయని ఆరోపించారు. ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. ఆర్థిక విధ్వంసం అంటే ఇదేనని జగన్ చెప్పారు. చంద్రబాబు చెప్పిన అబద్ధాలను, చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామని జగన్ తెలిపారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం -07-ఫిబ్రవరి-2025

## తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన పిల్లల పై కఠిన చర్యలు...

### పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 06.రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మా అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని, ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము, కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు, కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి కి ఫిర్యాదు చేయగా, వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని, తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా, పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని,వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అని అన్నారు.

## పేదప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల (జనం రిపోర్టర్ ):చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలంలి మరియు మొయినాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 11,60,000/- (రూపాయలు పదకొండు లక్షల అరవైవేలు)విలువ గల 24 చీఫ్ మినిస్టర్ రిలీఫ్



ఫండ్ ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లనియోజకవర్గానికి పది కోట్ల 40 లక్షల నిధులు మంజూరు:చేవెళ్ళ శాసనసభ్యులు "కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల (జనం రిపోర్టర్ ):చేవెళ్ల నియోజకవర్గం 5 మండలలకు సీఆర్ఆర్ లోని ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 10 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య తెలియజేసారు..ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్యమాట్లాడుతూ చేవెళ్ళ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్



డ్రైన్ ల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి సీతక్క చొరవతో రూ.10 కోట్ల 40లక్షల సీఆర్ఆర్ ( ఎస్సీ ఎస్పీ ) నిధులు మంజూరయ్యాయి అని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం చేసారు...ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

# మంత్రిని కలిసిన అమీర్ హంజా



పొదిలి (జనం రిపోర్టర్ ):ఈరోజు అమరావతి సచివాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ. ఆనం. రామ్ నారాయణ రెడ్డి గారిని కలిసిప్రకాశంజిల్లాలో జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ (ఎన్.హెచ్.ఎఫ్.డి.సి.,) ద్వారా పొందిన ఋణాల రికవరీ అక్రమ వసూళ్ళలో జాయింటు కలెక్టరు గారి ఉత్తర్వులు పాటించాలా...?. ప్రకాశంజిల్లా దివ్యాంగుల కార్పోరేషన్, జిల్లా మేనేజర్ జి. అర్చన గారి ఉత్తర్వులు పాటించాలా...?.. అనేది తెలియక శారీరకంగా, ఆర్థికంగా, మానసిక ఆందోళనలకు గురి చేస్తున్నారు. విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్. అమీర్ హంజా..ప్రకాశం జిల్లా దివ్యాంగుల కార్పోరేషన్ లో దివ్యాంగులకు మంజూరు చేసిన జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) సంస్థ ద్వారా పొందిన ఋణాల నెలవారీ ఇ.ఎం.ఐ., ల వసూళ్ళలో గందరగోళం నెలకొన్నది. జాయింటు కలెక్టరు మరియు ప్రకాశం జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి ఉత్తర్వులను ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా మేనేజర్ అయిన శ్రీమతి. గురజాల. అర్చన గారు బేఖాతర్ చేస్తున్నారు. జె.సి. గారి ఉత్తర్వులకు ప్రత్యామ్నాయంగా మరో ప్రకటన జి. అర్చన గారు విడుదల చేసింది. దీనితో దివ్యాంగులు జాయింటు కలెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి ఉత్తర్వులను పాటించాలా లేదా..? అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా మేనేజర్ అయిన శ్రీమతి. గురజాల. అర్చన గారు విడుదల చేసిన ప్రకటన మేరకు చెల్లించాలో అర్థం కాక అయోమయానికి, ఆందోళనలకు గురవుతున్నారు. ఒకవేళ జాయింట్ కలెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి ఉత్తర్వులను సవరించాల్సి ఉంటే, ఋణ గ్రహీతలకు జాయింటు కలెక్టర్ వారి పేర రివైజ్డ్ ఉత్తర్వులు ఇవ్వాలి. అలా కాకుండా ఒక ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏ మేరకు సబబు. ప్రతి లబ్ధిదారునికి నిర్ణీత ఉత్తర్వులు ఇవ్వాలని, అక్రమంగా వసూలు చేసిన నగదును లబ్ధిదారులకు తిరిగి చెల్లించాలని, బాధ్యులైన ఏ.డి., అర్చన గారి మీద మరియు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న ప్రకాశంజిల్లా దివ్యాంగుల కార్పోరేషన్ అధికారి కొర్రపాటి. రామచంద్రరావు గారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు దివ్యాంగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియపరచిన స్పందించడం లేదు.

### తీవ్ర ఆందోళనలో దివ్యాంగులు:

ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ దివ్యాంగులకు మంజూరు చేసిన ఋణాల నెలవారీ ఇ.ఎం.ఐ., వసూళ్ళలో గందరగోళము నెలకొన్నది. ఋణాల మంజూరులో దివ్యాంగ లబ్దిదారుని వాటాగా చెల్లించిన డబ్బును కూడా 6% వడ్డీతో జాయింటు కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు వసూలు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం అని దివ్యాంగులు లబోదిబో మన్నారు. ఒక ఐ.ఏ.ఎస్., అధికారి(జె.సి) దివ్యాంగుల నుంచి అక్రమంగా వసూలు చేయమని ఉత్తర్వులు ఇవ్వడం వెనుక గల ఆంతర్యము ఏమిటి. ఆయన పూర్తిగాతెలుసుకున్న తరువాత ఉత్తర్వులు ఇచ్చారా లేక ఏ.డి., అర్చన గారు ఆయనను తప్పుదోవ పట్టించారా.?.. ప్రభుత్వము దివ్యాంగుల సంక్షేమము నిమిత్తము ఋణాలు మంజూరు చేస్తుంటే ప్రకాశంజిల్లా ఏ.డి., అర్చన గారు వికటజీవులైన దివ్యాంగుల నోళ్ళు కొడుతున్నారు. అప్పోసొప్పో తెచ్చి లబ్ధిదారుని వాటా చెల్లిస్తే, ఆ వాటాను సైతం తిరిగి వడ్డీతో చెల్లించాలని జిల్లా జాయింటు కలెక్టరు గారు ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని దివ్యాంగులు వాపోతున్నారు.దివ్యాంగుల నుంచి అక్రమంగా వసూళ్ళు చేస్తున్నారు. ఈ విషయమై ప్రకాశం జిల్లాలోని దివ్యాంగ సంఘాలు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులకు, ప్రకాశంజిల్లా కలెక్టరు వారికి మరియు పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమ వసూళ్ళు ఆపాలని, ఒక్కొక్క లబ్ధిదారుడు నెలవారీ ఇ.ఎం.ఐ., ఎంత చెల్లించాలని, అక్రమ వసూళ్ళకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రము అందజేశారు.

### ప్రకటన విడుదల చేసిన ప్రకాశం జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్.,

పలు ఫిర్యాదుల అనంతరము గతములో జాయింట్ కలెక్టర్ గారి ఉత్తర్వులలో తెలిపిన నెలవారీ ఇ. ఎం.ఐ.,ని సవరించి అంతకంటే తక్కువగా చెల్లించాలని ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో విడుదల చేసిన తేదీ కూడా లేదు. గతములో లబ్ధిదారులు ఎక్కువగా చెల్లించిన మొత్తాన్ని లోనుకు జమ చేస్తామని తెలిపియున్నారు. అంటే గతములో అక్రమ వసూలు చేసిన సొమ్ము ఏమైనది... ఆ సొమ్ము ఇప్పటివరకు ఎక్కడ జమ చేశారనే విషయము పలు అనుమానాలకు తావిస్తోంది. పైగా ఇప్పటివరకు దివ్యాంగులను మానసిక, శారీరక, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన ఏ.డి., అర్చన గారిపై చట్టపరంగా తీసుకున్న చర్యలు ఏమిటి....

### దివ్యాంగుల ఋణాలలో అక్రమంగా వసూలు చేసిన నగదును తిరిగి చెల్లించండి:

ఇప్పటివరకు లబ్ధిదారుల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్మును తక్షణమే లబ్ధిదారులకు తిరిగి చెల్లించాలి ఇప్పటికైనా ప్రతి ఋణ గ్రహీతకు గతములో మాదిరి ప్రతీ నెల వారి ఇ.ఎం.ఐ., చెల్లింపుపై వివరణ ఇస్తూ జాయింటు కలెక్టర్ గారు ఉత్తర్వులు ఇవ్వాలి. ఇప్పటివరకు దివ్యాంగులను మానసికంగా, శారీరకంగానూ, ఆర్థికంగానూ ఇబ్బందులకు గురి చేసిన ఏ.డి. అర్చన గారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మంత్రి గారిని కలిసిన వారిలో ఎన్. వి. హెచ్. ఎస్. ఎస్. అధ్యక్షులు ధూపాటి రమణయ్య, బాణవత్. వెంకటేశ్వరరావు, రసూల్ తదితరులు కలిశారు.

## : "భరోసా సెంటర్" ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా...

### "భరోసా సెంటర్" వార్షికోత్సవ సందర్భంగా బాధితులకు ఆర్థిక సహాయం...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 06. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన "భరోసా సెంటర్" ప్రారంభించి సంవత్సరా కాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అట్టి కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ హాజరై, బాధితులతో మాట్లాడి వారికీ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ద్వారా బాధిత




మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయి. హింస లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు.లైంగిక వేధింపులకు



గురైన బాధిత మహిళాల కు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని సిపి అభినందించారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, మల్లేష్ లు, భరోసా సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

### అబ్రహం లింకన్, బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లకలెక్టర్ ప్రతీక్ జైన్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):విద్యార్థులు గట్టి నమ్మకం, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు అయ్యేలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థులకు సూచించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ప్రేరణ మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై తర్ఫీదు , మనోధైర్యాన్ని, వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు సునీత మేరీ, మాధవాచారి, వేణుగోపాల్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రేరేపకులు (మోటివేటర్స్) కె.రామచంద్రుడు, కె .మాధవి, మహేందర్, ఉదయ్ కుమార్, గోపీనాథ్, రమేష్ లు తరగతులను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలు అతి సమీపంలో ఉన్నందున సమయం వృధా చేయకుండా, ప్రతి సబ్జెక్టులో తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ప్రేరణ మరియు శిక్షణ తరగతుల్లో




మోటివేటర్స్ సూచించిన మెలకువలను పాటిస్తూ అతి సులభతరంగా అర్థం చేసుకొని అన్ని ప్రశ్నలకు సమాధానాలు చేసే విధంగా విద్యార్థులకు విద్యార్థిని సన్నద్ధం కావాలనీ కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. చదువుకు పేద, ధనిక అనేది ఏది ఉండదని పట్టుదలతో ముందుకు వెళితే ఏదైనా సాధ్యపడుతుందని కలెక్టర్ తెలిపారు.వసతి గృహాల్లో చదువుకున్న విద్యార్థులందరూ పేదరికం నుండి వచ్చిన వారు కాబట్టి చదువుతో మీ భవిష్యత్తును మార్చుకొని మీ




తల్లిదండ్రులు గర్వించేలాగా మంచి గుర్తింపును తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.అతి పేద కుటుంబంలో జన్మించిన అబ్రహం లింకన్ ప్రపంచంలో అతిపెద్ద దేశమైన అమెరికాకు అధ్యక్షులుయ్యారని అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేదరికంతోపాటు సమాజంలో ఎంతో వివక్షతకు గురైనప్పటికీ తను లక్ష్య సాధన దిశగా పయనిస్తూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ ( స్టేషనరీ )అందించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, సహాయ సంక్షేమ అధికారులు ఉమాపతి, వీరానందం, శుక్రవర్ధన్ రెడ్డి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముంపు మండలాల్లో సిఐఐ బృందం పర్యటన



వేలేరుపాడు, కుక్కునూరు (జనం రిపోర్టర్ ):వేలేరుపాడు, కుక్కునూరు :జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలను సంవర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సమగ్ర సమాచారం అందించాలని సిఐఐ బృందాన్ని కలెక్టర్ కే, వెట్రిసెల్వి కోరారు, ప్రకృతి వైపరిత్యాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలపై అధ్యయనం చేసేందుకు సిఐఐ బృందం ముంపు మండలాలు అయిన వేలేరుపాడు, కుక్కునూరు కు రావడం జరిగింది, ఈ మండలాల్లో భారీ వర్షాల కారణంగా చాలా గ్రామాలు ముంపు భారిన పడుతున్నాయన్నారు, వీటిని సమర్ధంగా ఎదుర్కుని,నష్ట తీవ్రతను తగ్గించేలా సూచనలు ఇచ్చేందుకు ఈ యొక్క బృందం పర్యటించింది, గోదావరి వరదల సమయంలో ఈ మండలాల గ్రామాల్లో ప్రభుత్వ సహాయ, సహకారలు ఎలా ఉంటాయి అని ఈ బృంద సభ్యులు గ్రామాల్లోని ప్రజలను అడిగి తెలుసు కున్నారు, ఆ యొక్క సమయంలో ఎటువంటి సహాయాలు ప్రభుత్వం తరపున చేయాలో ప్రజల నుండి అడిగి సమాధానలు తెలుసుకున్నారు, మరియు ఈ యొక్క బృందం వెలేరుపాడు, యర్రబోరు, రేపాకగొమ్ము, సుద్దగుంపు, నడిమిగొమ్ము, తాట్కూరుగొమ్ము కాలనీ, కుక్కునూరు, మొదలైన గ్రామాల్లో పర్యటించి వారి యొక్క సమస్యల మీద అధ్యయనం చేయడం జరిగింది, ఈ యొక్క బృందం వెంట తహసీల్దార్ డి, వి, సత్యనారాయణ, ఆర్, ఐ భుజంగారావు, విఆర్వో లు, సంగీతరావు, వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన న నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లోని రాయికోడు, కల్వల గ్రామాలలో పర్యటించారు. నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ భాస్కర్ గారు నారాయణపేట జిల్లా అధికార ప్రతినిధి నర్సం గౌడ్ నర్వ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తీలేటి అజిత్ సింహారెడ్డి లతో కలిసి పర్యటించారు.ఇట్టి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రాయకోడు గ్రామంలోని ప్రైమర్ స్కూల్ మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.అక్కడ చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా అందిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది.మధ్యాహ్న భోజనానికి కావాల్సిన నూతన పాత్రలను తన సొంత





నిధులతో అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇంతకు మునుపు ఇచ్చినటువంటి హామీ గుర్తుంచుకొని మరి ప్రైమరీ స్కూల్ వాలంటీర్లకు 40 వేల రూపాయలు జీతం అందజేశారు. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గారు స్కూలుకు సహాయం అందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం అంగన్వాడి కేంద్రాలకు ఇచ్చినటువంటి హామీని పిల్లలకు కావాల్సిన ప్లేట్లు గ్లాసులు అందించడం జరిగింది.రెండవ అంగన్వాడీ కేంద్రంలో నీటి సమస్య ఉందని తెలుసుకొని వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడి నూతన భవనానికి స్థల పరిశీలన చేయడం జరిగింది.రాయికోడ్ గ్రామంలోని అంబేద్కర్ కూడలిలో కేంద్రం నిధులతో ఏర్పాటు చేసేటటువంటి ఐమాక్స్ లైట్ల స్థల పరిశీలన చేయడం జరిగింది.అదేవిధంగా కల్వల గ్రామంలోని ప్రైమర్ స్కూల్ మధ్యాహ్న భోజన వసతులను ఆకస్మికంగా తనకి చేసి అక్కడే విద్యార్థులతో పాటు భోజనం చేయడం కూడా జరిగింది. అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రం 2 లో 32 ఇంచెస్ ఎల్ఈడి టీవీ ని స్వయానా తన సొంత నిధులతో బహుకరించడం జరిగింది. అలాగే నూతన అంగన్వాడి భవనం గురించి చర్చించడం జరిగింది. కచ్చితంగా ఎంపీ అరుణమ్మ తో చర్చించి నూతన అంగన్వాడి భవనాన్ని మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వాల్ బూత్ అధ్యక్షులు మరియు బిజెపి సీనియర్ నాయకులు రామాంజి సాయిలు హనుమంతు రాయికోడు మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి వెంకట్ నరసింహులు ఎండి షఫీ ఉద్దీన్ రాయికోడ్ బూత్ అధ్యక్షులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు పై అవగాహన




రేపల్లె (జనం రిపోర్టర్ ):.స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె రసాయన శాస్త్ర విభాగం , ఆధ్వర్యంలో గురువారం భూసార రసాయన పరీక్షలులి అనే వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సీ రవిచంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ గ్రామాలలోని మట్టిని తీసుకొని వచ్చి వాటి భూ సార పరీక్షలు చేసారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ మృత్తికా రసాయన విశ్లేషణ నిపుణులు ప్రొఫెసర్ సింగంశెట్టి ముత్తా రెడ్డి మాట్లాడుతూ సాయిల్ కెమికల్ ఎనాలిసిస్ అనేది నేలలోని రసాయన లక్షణాలను విశ్లేషించడానికి ఉపయోగించే పద్ధతుల సమితి అని,సాయిల్ కెమికల్ ఎనాలిసిస్‌లో ఉన్న కొన్ని ముఖ్యమైన అంశాలు:1. పీ హ్ చ్ విశ్లేషణలి: నేల యొక్క పీ హ్ చ్ స్థాయిని కొలవడం.2. పోషకాల విశ్లేషణలి: నేలలోని నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాల స్థాయిలను కొలవడం.3. లోహాల విశ్లేషణలి: నేలలోని భారీ లోహాల స్థాయిలను కొలవడం.4. నీటి శుద్ధి విశ్లేషణలి: నేలలోని నీటి శుద్ధిని విశ్లేషణ చేయటం అని పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు కే. అనూష మాట్లాడుతూ రైతులకు సారవంతమైన, పోషకాలతో కూడిన నేలకు రసాయన పరీక్షల ద్వారా నైట్రోజెన్, భాస్వరం మరియు పోటాష్ యొక్క లభ్యత కనుగొని ఫలప్రధమైన వ్యవసాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి బి.కోటేశ్వరరావు, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి. వి. రవీంద్ర పర్యవేక్షించినారు...

# బడ్జెట్లో తెలంగాణకు ఇచ్చింది గుండు సున్నా..!! తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష ఎందుకు..!!

## ప్రధానమంత్రి మోడీకి తెలంగాణపై ఉన్న సవితి ప్రేమ మరోసారి బయటపడింది..!!

## నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్ ): కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపుతుందని కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్లో కేటాయింపులో తెలంగాణపై వివక్ష చూపుతుందని అన్నారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ బడ్జెట్ కేటాయించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించకుండా పక్షపాతం వహించినని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం తెలంగాణ నుండి 26 కోట్ల రూపాయలను పన్నులు తీసుకొని బడ్జెట్లో తెలంగాణకు చిటాన్చింది గుండు సున్నా అని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడుసార్లు పీఎం అయినా పేదలకు చేసిందేమీ లేదని అయినా తెలిపారు.

# బడ్జెట్లో తెలంగాణకు ఇచ్చింది గుండు సున్నా..!! తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష ఎందుకు..!!

## ప్రధానమంత్రి మోడీకి తెలంగాణపై ఉన్న సవితి ప్రేమ మరోసారి బయటపడింది..!!

## నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్ ): కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపుతుందని కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్లో కేటాయింపులో తెలంగాణపై వివక్ష చూపుతుందని అన్నారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ బడ్జెట్ కేటాయించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించకుండా పక్షపాతం వహించినని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం తెలంగాణ నుండి 26 కోట్ల రూపాయలను పన్నులు తీసుకొని బడ్జెట్లో తెలంగాణకు చిటాన్చింది గుండు సున్నా అని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడుసార్లు పీఎం అయినా పేదలకు చేసిందేమీ లేదని అయినా తెలిపారు.

# ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచి ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించాలి




రేపల్లె (జనం రిపోర్టర్ ):కార్మిక, ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడే పిడిఎఫ్ నేత కెఎస్.లక్ష్మణరావును కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఉద్యోగ-కార్మిక సంఘాలు మద్దతిచ్చి మరోసారి గెలిపించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, ప్రధానకార్యదర్శి సిహెచ్.మజుందార్ లు పిలుపు...లి కార్మిక వర్గ సమస్యలు పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి అనే ఎజెండా మీద సిఐటియు రేపల్లె నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజల గొంతుకగా,ప్రజాఉద్యమాలను బలపరుస్తు 2007 నుండి పిడిఎఫ్ పేరుతో రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక,కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ ఉద్యోగులు,రైతులు వివిద ప్రజ సంఘాలు సమస్యలు మీద శాసన మండలిలో పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు పనిచేస్తున్నారు. ఇప్పుడు ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజ ఉద్యమాలు, విద్యార్థి,యువజన,రైతు ప్రజ సమస్యలు వినిపించే గొంతిక పిడిఎఫ్ మాత్రమే కావున విశాలంగా ఉన్న కార్మికవర్గం మద్దతు ఇచ్చి మరో సారి శాసన మండలిలో మన మన గొంతుకను వినిపించే కేఎస్.లక్ష్మణరావు గారిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న రేపల్లె నియోజకవర్గం సీఐటీయూ అనుబంధ కార్మిక,ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.పట్టభద్రులు ఉపాధ్యాయులకి కేటాయించిన శాసనమండలిలో రాజకీయపార్టీలు కాకుండా కార్మిక,ఉద్యోగ ప్రజా ఉద్యమాలను బలపరిచే పిడిఎఫ్ అభ్యర్థులు గెలుపు కోసం సమిష్టి కృషి చేయాలని సిఐటియు రేపల్లె నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న అందరూ తీర్మానించుకోవడం జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు వివిధ సంఘాల నేతలు బాపట్ల జిల్లా నాయకులు ఎన్.బాబురావు, కెవి.లక్ష్మణరావు,యు.రామకృష్ణ, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# సబ్ డిస్టిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం




రేపల్లె (జనం రిపోర్టర్ ):సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టి మెంబర్ అప్రోప్రియేట్ అథారిటి కమిటీ మరియు సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ రేపల్లె ఆర్ డి ఓ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది ...ఈ సమావేశం లో ఆర్ డి ఓ . ఎన్ రామ లక్ష్మి మాట్లాడుతూప్రతి స్కాన్ సెంటర్ కి క్లినికల్ పి సి పి ఎన్ డి టి రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలనిగర్భవతులకు ఆర్ ఎం పి ప్రిస్క్రిప్షన్ తో స్కాన్ చేయకూడదనీ,ప్రతి స్కాన్ సెంటర్లు కంపల్సరీ గా రికార్డు మెయింటెయిన్ చేయాలి, పేషెంట్ పేరు,ఏజ్,అడ్రస్,కాంటాక్ట్ నెంబర్,రిఫర్ చేసిన డాక్టర్ పేరు,హాస్పిటల్ అడ్రస్ తప్పని సరిగా ఉండాలనీ, పి హ్ చ్ ఎస్ లో హై రిస్క్ ఏ ఎన్ ఎం నీ 108 ద్వారా దగ్గరలో ఉన్నా సీ హ్ చ్ సి కి కానీ, డి హ్ చ్ కి కానీ, జి జి హ్ చ్ కి పంపించాలని సుచించారుప్రతి గవర్నమెంట్ స్కూల్ మరియు కాలేజెస్ లో అవేర్నెస్ క్యాంప్స్ కండక్ట్ చేయాలనీఆడపిల్ల యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించాలనిఎక్కువగా ఏరియా లో - అవైడ్ చైల్డ్ మారేజ్స్,చైల్డ్ లేబర్,చదువుకోమని మోటివేట్ చేయాలిఉన్నా ఏరియాలో స్పెషల్ మెడికల్ కాంప్స్ కండక్ట్ చేయాలనీ అలాగే ఎవరైనా కి విరుద్ధంగా చర్యలకు పాల్పడినట్లు ఐతే వారికి కఠిన చర్యలు తప్పవని తెలియ చేయడం జరిగిందిఈ సమావేశం లో కమిటీ సభ్యులుడీఎస్పీ శ్రీ.ఆవుల శ్రీనివాసరావు రావు గారు, . భూషణ్ రావు గారు,. వసంత వీర రాఘవయ్య గారు,. సుధరకారన్, శ్వేతా, కృష్ణ చైతన్య , రమేష్ గారు,జాన్ ప్రసాద్,. షేఖ్ షాహిన్,శ్రీ సక్సేనా రోటరీఖదీ శ్రీ ప్రభాకర్ ఙ ,శ్రీమతి . మరియమ్మ ,శ్రీమతి పాల్గొన్నారు

# శ్రీ బాల కోటేశ్వర స్వామి హుండీ ఆదాయం 69 .883



రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె మండలం అర్వపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవాలయం నందు గల హుండీని రేపల్లె తనిఖీదారు ఎస్ కుమార్ బాబు గారి పర్యవేక్షణలోఈరోజు లెక్కింపగా %=o% 69883 /రూపాయలు వచ్చి యున్నవిగత సంవత్సరము కన్నా రూ 34241/ అధికముగా వచ్చియున్నది ఈ కార్యక్రమం నందు గ్రామ పెద్దలు కొమ్మూరు సత్యనారాయణ శర్మ ఆలయ అర్చక స్వామి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ కె బి శ్రీనివాసరావు స్వామివారిని దర్శించినారు మహాశివరాత్రి సందర్భంగా వచ్చు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు నకు సదరు దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలము పాట జరిగినది అందు కొబ్బరి చిప్పలు పోగుచేసుకొనే హక్కు రూ 39000/ రూపాయలకు హెచ్చుబాట వచ్చి ఉన్నది ఇది గత సంవత్సరము కన్నా 11 వేల రూపాయలు అధిక ఆదాయం వచ్చి ఉన్నది అని సదర్ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపినారు ఈరోజు 26.02. 2025 న జరుగు మహాశివరాత్రి ఉత్సవముల సందర్భమున తిరునాళ్ళ కు, సదరు స్వామి వారి దర్శనం నిమిత్తము దేవాలయమునకు వచ్చు భక్తులకు సౌకర్యములను కల్పించుట క్యూలైన్లు ఏర్పాటు తదితర విషయములను పరిశీలించు నిమిత్తము మరియు తగు సూచనలు చేయ నిమిత్తము ఉప కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కే బి శ్రీనివాసరావు గారు సదరు దేవాలయమునకు విచ్చేసినారు. పరిశీలించిన తదనంతరము తగు సూచనలు చేసినారు తదనంతరము స్వామివారి సన్నిధిలో పూజా కార్యక్రమం లో పాల్గొని ఉన్నారు




# శివరాత్రి మహోత్సవముల పోస్టర్ ఆవిష్కరణ



పెదకాకాని (జనం రిపోర్టర్ ):ఈనెల 23వ తేదీ నుండి జరుగు శివరాత్రి మహోత్సవములు పోస్టర్ను గురువారం స్థానిక శివాలయంలో ఎమ్మార్వో టి కృష్ణ కాంత్ డిసి గోగినేని లీలా కుమార్ ఆవిష్కరించారు ఈరోజు అన్ని శాఖల అధికారులతో ఉత్సవాల సందర్భంగా ఏ విధమైన ఏర్పాట్లు చేయాలి అనే విషయంపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు ముఖ్యంగా పారిశుధ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ప్రత్యేక క్యూ లైన్ ద్వారా దర్శనం ఏర్పాట్లు చేయాలని వచ్చిన వారికి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక పోలీసు వారితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు భక్తుల కొరకు ప్రత్యేకమైన మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగిందని ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు

# జిల్లా లోని నాలుగు నియోజకవర్గాలలో చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి,, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులతో ఏర్పటు చేసిన సమావేశము లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో నాలుగు నియోజకవర్గాలలో రెండు పడకల గదుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు జిల్లా లో 851 ఇండ్లు పూర్తి అయినవని, మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తే పేదవారికి ఇండ్లు అందుబాటులోకి వస్తాయని , ఇండ్లకు నివాసయోగంగా ఉండేందుకు అవసరమైన వాటర్ సప్లయ్, రోడ్లు , డ్రైనేజీ ,విద్యుత్,




తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని శాఖ ల సమన్వయంతో ముందుకేల్లాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వారిగా ఎక్కడ ఏ ఏ పనులు పూర్తి అయ్యా యి , ఇంకా ఎన్ని పురోగతిలో ఉన్నవి , పూర్తి కావలసినవి ఇంకా ఎన్ని ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతి రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పోరేషన్ వారి అధ్వర్యంలో చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, నిర్మాణంలో ఉనటువంటి ఇండ్ల పనులను వివిధ శాఖల సమన్వయంతో పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశములో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తులు) సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కృష్ణయ్య, పంచాయతి రాజ్ ఈ ఈ ఉమేష్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ శ్రవన్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భోజనశాల నిర్మాణమునకు లక్ష రూపాయలు విరాళం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటిశ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనిగండ్ల నందు తెలుగు సహ ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీమతి అవుతు ఇంద్రావ ఎఫ్ సి తి గారు పాఠశాలలో విద్యార్థులు భోజనం చేయుటకు అవసరమైన భోజనశాల నిర్మాణమునకు గాను ఒక లక్ష రూపాయలు విరాళముగా ఇచ్చినారు.అవుతు ఇంద్రావతి గార్కి ప్రధానోపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్ వారికి ధన్యవాదములుతెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంబూరు తిరుపతిరావు,ఎస్ఎంసి చైర్మన్ చాదరాజుపల్లి వెంకటేశ్వరరావు, ఎస్ .ఎం. సి.కమిటీ సభ్యులు,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత పొదుపు నిధి ( త్రిఫ్ట్ ఫండ్) ని 3 సంవత్సరాల నుండి 2 సంవత్సరాలకు కుదించడం సరికాదు

## చేనేత సహకార సంఘం అధ్యక్షులు మహంకాళి చంద్రమోహన్




అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ చేనేత అభయహస్తం పథకం కింద పొదుపు నిధి ఫండ్ కాల పరిమితిని 3 సంవత్సరాల నుండి 2 సంవత్సరాలకు కుదించడం సరికాదని అమరచింత చేనేత సహకార సంఘం అధ్యక్షులు మహంకాళి చంద్రమోహన్ అన్నారు. గురువారం అమరచింత పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయంలో ఆయన చేనేత కార్మికులతో సమావేశం అయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మూడు సంవత్సరాలు కొనసాగించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాల పరిమితిని రెండు సంవత్సరాలకు తగ్గించడం దారుణం అని అన్నారు. దీనివల్ల ఒక్కో కార్మికుడు 60 నుండి 70 వేల రూపాయల నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ పొదుపు నిధికి కేవలం ఇద్దరి కార్మికులనే తీసుకోవడం సరికాదన్నారు. ఇద్దరితో పాటు మరో సహాయకుడిని ఇందులో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పొదుపు నిధికి కాలపరిమితిని తగ్గించడం వల్ల ఒక్కో కార్మికులు 50 నుండి 60 వేల రూపాయలు నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి మూడు సంవత్సరాలు కొనసాగించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారని అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని వెంటనే కార్మికులకు రుణమాఫీ చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని కోరారు. పొదుపు నిది కాళ్ల పరిమితిని తగ్గించడం పై త్వరలో ఏడి ని కలుస్తామని చంద్రమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి క్యామ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఒగ్గు రామలింగం, డైరెక్టర్స్, సంభారి సత్యం, తిరుమల లక్ష్మీ దేవమ్మ చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## బాధితులకు కంటి ఆపరేషన్లు విజయవంతం



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి నందు కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్ నగర్ దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న కంటి చూపు బాధితులకు కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు చేశారు. కంటి వైద్య నిపుణులు బృందం ఆధ్వర్యంలో కంటి పొరలు ఉన్నవారికి కంటి పొరలు తీసి ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాష మాట్లాడుతూ జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ చైర్మన్ మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేంద్రియ బోయి ఐఏఎస్ కందూరు రామిరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి దామోదర్ రెడ్డి లయన్స్ ఎం బాలకృష్ణారెడ్డి వైస్ చైర్మన్ కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి వైద్య సిబ్బందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సేవాగుణంతో మానవత్వ హృదయంతో ప్రతి ఒక్కరు వృద్ధులకు కంటి చూపు బాధితులకు అనారోగ్య సమస్యలతో బాధలు అనుభవిస్తున్న వారికి అండగా ఉండాలని మీ ప్రాంతాలలో ఉచిత వైద్య సేవలు శిబిరాలు నిర్వహిస్తున్న సమాచారం తెలిస్తే బాధితులకు తెలియజేసి వారికి చేయూతనివ్వాలని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నికిత వైద్య సిబ్బంది తోపాటు ఖాజా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు సమాజంలో బాధ్యతాయుతంగా మెలగాలి




అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):అమ్మాయిలు సమాజంలో బాధ్యతాయుతంగా మెలగాలని అమరచింత పోలీసు స్టేషన్ మహిళ పోలీసు సిబ్బంది జ్యోతి ,శాంతి ప్రియ అన్నారు. గురువారం అమరచింత మండలంలోని మస్తిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు సమాజంలో పాఠశాలలో తల్లిదండ్రుల వద్ద ఎలా నడుచుకోవాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మమాట్లాడుతూ(అమ్మాయిలకు )కుటుంబంలో, పాఠశాలలో సమాజంలో ఎలా ఉండాలి, ఏ విధంగా మెలగాలి బాధ్యతాయుతమైన, గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించడానికి సలహాలు, సూచనలు అందించారు. అనంతరం మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శాంతి ప్రియ లను బాలికలు, ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటన్న, ఉపాధ్యాయులు ఎస్ ప్రభాకర్, ఎం. పాండు, కే రామన్ గౌడ్ ఎం నాగరాజు, ఏ రాజేష్ ఎస్ క్రాంతి, వెంకటేశ్వరమ్మ ఏ శ్రావణి పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన జాకబ్ వర్ధంతి.




(జనం రిపోర్టర్ ):ప్రజాకళాకారుడు అమరజీవి కామ్రేడ్ జాకబ్ నాలుగవ వర్ధంతి సందర్భంగా గురువారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో నాయకులు,కళాకారులు,కళాభిమానులు జాకబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ జాకబ్ 45 సంవత్సరాల పాటు కవిగా,కళాకారుడిగా జన చైతన్యానికి పాటుపడినారని కొనియాడారు,సింగరేణి బిడ్డగా గని కార్మికుల సమస్యలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, కూలీలు,పేదప్రజల సమస్యలను కూడా జోడించి వందలాది కళా ప్రదర్శనలు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించినాడని ఆయన జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ప్రజా కళాక్షేత్రంలో జాకబ్ లేనిలోటు తీర్చలేనిదన్నారు.జాకబ్ స్మారకంగా నిర్మాణమౌతున్న విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్ లు హాజరై ప్రసంగించారు, కళాకారులు దయా నర్సింగ్,జనగామ రాజనర్సు లు జాకబ్ ను స్మరిస్తూ గీతాలాపన చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు మార్కాపురి సూర్య,రేణికుంట్ల ప్రీతం,పడాల కనకరాజు, మాటేటి శంకర్,యం.డి.గౌస్,సుందర్ రాజ్,జగన్,అప్పాల పోశం,సత్యనారాయణ, జైపాల్ రెడ్డి,చంద్రపాల్,తొడుపునూరి రమేష్ కుమార్, తదితరులు పాల్కొని జాకబ్ కు నివాళులర్పించారు.

## వివో లకు బ్యాంక్ ఖాతాల్లో వేతనాలు వేయాలి



వరంగల్ (జనం రిపోర్టర్)ఇందిరా కాంతి పథకంలో పనిచేస్తున్న ఐకెపి వివో ఏలకు వచ్చే గౌరవ వేతనం నేరుగా వివో బ్యాంక్ ఖాతాల్లో వేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈరోజు నల్లబెల్లి మండల కేంద్రంలో యూనియన్ మండల అధ్యక్షుడు రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోల దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామ సమైక్యలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రెన్యువల్ చేసే విధానాన్ని రద్దు చేయాలని వివో ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అనేకమంది వివోఏలు పని ఒత్తిడితో అనారోగ్యాలకు గురవుతూ మృతి చెందుతున్నారని కావున ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన వివో లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవ వేతనం కాకుండా నెలకు 26 వేతనం ఇవ్వాలని అన్నారు.2025-26 మార్చి బడ్జెట్లో ఆ విధంగా నిధులు కేటాయింపు చేయాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కరుణ జిల్లా కోశాధికారి ఏకాంబరం మండల గౌరవ సలహాదారులు ప్రసాద్, మండల కార్యదర్శి మమత కోశాధికారి మహిపాల్, మండల నాయకులు మంజుల, అనసూయ,అంజలి, ఉమా, సంపత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో నేతకానీలకు తీవ్ర అన్యాయం....

### రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణలో పునరాలోచన చేయాలి...

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్...




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 06. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నేతకాని కులస్తులను అవమానించి తీవ్రంగా అన్యాయం చేసిందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆరోపించారు. నేతకానీ సంఘం పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి పేగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయాన్ని నిన్నటి క్యాబినెట్లో ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 15 లక్షల పైగా ఉన్న నేతకానిలను కేవలం ఒక లక్షా ముప్పై వేల జనాభా గా చూపించడం దారుణమన్నారు. వర్గీకరణకు తాము వ్యతిరేకం కామని, వర్గీకరణ అనివార్యమైతే ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి వర్గీకరణ చేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు . వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు కేవలం సలహా మాత్రమే ఇచ్చిందని, దాన్ని బూచిగా చూయించి తప్పులతడకల సర్వేలతో వర్గీకరించి నేతకానిలను అవమానించారని మండిపడ్డారు. నేతకానిలు ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడం వల్ల భూమిపై హక్కు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, చదువుకున్న ఉద్యోగాలు రాక నేతకానిలు ఇంకా ఈ 77 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభాను కూడా తక్కువగా చూపించారని, ఎక్కువ జనాభా కలిగిన కులాలను తక్కువగా తక్కువ జనాభా కలిగిన కులాలను ఎక్కువగా జనాభా ఉన్నట్లుగా చూయించడం సరికాదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన జనకులగణన సర్వే రిపోర్ట్ బయటపెట్టాలన్నారు. అప్పుడే ఏ కులం ఎంతమంది ఉన్నారనేది తేటతెల్లమవుతుందన్నారు. నేతకాని మహర్ సమాజం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తుందని, రాజ్యాంగ రక్షణ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలందరూ ఏకం కావాలని అందరూ సమానత్వంతో బ్రతకాలని కోరుకున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ విషయంలో పునరాలోచన చేసి, కులగలను విషయంలో ప్రత్యేక అధికారిని నియమించి వారి వారి జీవనస్థితిగతులను అధ్యయనం చేసి వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ పెంచాలని కోరారు. లేనియెడల ప్రజా సఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. నేతకానీల హక్కుల సాధనకు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామని, త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నేతకాని మహర్ ముఖ్య నాయకులతో నేతకానిల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నేతకానీలు, నేతకానీ ఉద్యోగస్తులు, యువకులు, అంబేద్కర్ వాదులు, మహిళా నాయకులు, నేతకాని ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, డివిజన్, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ , పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి మల్లేష్, కుమ్మరి యువరాజ్, కామేర పద్మ, మాదాసు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులలో నిందితుల అరెస్ట్ రూ. 8 లక్షల విలువగల సొత్తు స్వాధీనం



రేపల్లె (జనం రిపోర్టర్ ):వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు నిందితులను అరెస్టు చేసినట్లు రేపల్లె డిఎస్పి ఏ శ్రీనివాసరావు తెలిపారు. పట్టణ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల పట్టణంలోని జగనన్న కాలనీ, ఉయ్యూరు వారి పాలెం, కస్తురివారి వీదిలో జరిగిన వరస దొంగతనాల పై వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రత్యేక పోలీస్ బృందాలతో దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు. దొంగతనాలు జరుగుతున్న తీరును సాంకేతిక నిపుణుల సాయంతో నిందితులను అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. ఇరువురు నిందితులలో ఒకరు జయవర్ధన్ అలియాస్ పండు 19 సం.చెరుకుపల్లి లో అదుపులోనికి తీసుకుని విచారించినట్లు చెప్పారు. అక్కడ నుండి మరో నిందితుడు నూతన్ బాబును తెనాలిలో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బంగారు నగలును రూ.1,50,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై 215/2024 అండర్ సెక్షన్ 331 (1). 305 (ఏ) బిఎన్ ఎస్ ప్రకాష్ కేసు నమోదు చేసామన్నారు. నిజాంపట్నం ఫిషర్ మెన్ కాలనీకి చెందిన మోపిదేవి జయవర్ధన్ అలియాస్ పండు, చెడు వ్యసనాలకు బానిసలై చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ ఉండేవాడని వివరించారు. పగలు సమయములో ఇంటికి తాళము వేసి ఉన్న ఇళ్ళను ఎంచుకుని ఏదైనా చిన్న పాటి ఇనుప వస్తువుతో తాళము పగలగొట్టి ఇంటిలోనికి వెళ్లి బీరువాలో బంగారపు వస్తువులు, డబ్బులు దొంగతనము చేసేవాడని తెలిపారు. దొంగతనము చేసిన వస్తువులు తన స్నేహిడైన దాసరి నూతన్ బాబుకు ఇచ్చి బంగారపు వస్తువులు కరిగించి చిన్న చిన్న ముక్కలుగా చేసి వాటిని అమ్మి వచ్చిన డబ్బులతో జల్సా లు చేసేవారని చెప్పారు. మోపిదేవి జయవర్ధన్ నిజాంపట్నం లో మూడు దొంగతనములు చేసి ఆ కేసులలో విజయవాడ లోని జువేనల్ హోమ్ కు వెళ్లి వచ్చినాడని తెలిపారు. అక్కడనుండి రేపల్లె పట్టణంలోని జగనన్న కాలనీ, ఉయ్యూరు వారి పాలెం, కస్తూరి వారి వీధి యనమలకుదురు, బాపట్ల తదితర ప్రాంతాలు దొంగతనాలు చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ముద్దాయిల వద్ద నుండి షుమారు 80 గ్రాముల బంగారపు నగలు మరియు చిన్న చిన్న ముక్కలు రూ 1,50,000 రూపాయలు నగదు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. రికవరీ చేయబడిన మొత్తము సొమ్ము విలువ షుమారు రూ .8 లక్షలు ఉంటుందని ప్రాథమిక అంచనా వేశారు. దొంగతనం కేసులో ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న రేపల్లె డియస్పీ శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా క్రైమ్ డియస్పి జగదీష్ నాయక్, క్రైమ్ సీఐ ప్రేమయ్య ఎస్ ఐ రవి ప్రకాష్, పట్టణ సీఐ మల్లిఖార్జునరావు, ఎస్సై రాజశేఖర్ పోలీస్ సాంకేతిక సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న భీమప్ప కొట్టాలా కాలనీవాసులు







జల్లిపల్లి/(జనం రిపోర్టర్ ): అనంతపురం జిల్లా కూడేరు మండలం జల్లిపల్లి గ్రామం సమీపంలో భీమప్ప కొట్టాలు కాలనీవాసులు పి ఏ బి ఆర్ డ్యాం హెచ్ ఎల్ సి కుడి కాలువ గండిపడడం వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అంతేకాకుండా జల్లిపల్లి గ్రామానికి వెళ్ళటానికి మార్గం సరిగ్గా లేకపోవడం వల్ల భీమప్ప కొట్టాల కాలనీవాసులు రానుపోను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు .స్కూల్ విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి ఈ కాలువ నీరు ఎక్కువ గా రావడం వల్ల స్కూలుకు వెళ్లేటప్పుడు పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు అంతేకాకుండా చుట్టుపక్కల ఉన్న రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు .ఎన్నోసార్లు సర్పంచ్ కు మరియు ఇతర హెచ్ ఎల్ సి అధికారులకు కంప్లైంట్ చేసినా కూడా ఫలితం లేకుండా పోయింది . క్కరు కూడా ఈ సమస్య పరిష్కారం చేయలేదు . ఒక ఐదారు సంవత్సరాలు నుంచి ఈ కాలనీ వాసులుకు మార్గం సరిగా లేక అనేక ప్రమాదాల బారిన పడ్డారు.ప్రభుత్వాలు మారినా ఈ సమస్య మాత్రం తీరడం లేదు ఏదైనా అత్యవసరం ఆరోగ్యం బాగోలేక ఎమర్జెన్సీ గా వెళ్లాలంటే ఇక్కడ చాలా ఇబ్బందిగా ఉంటుంది . రాకపోకలకు కాలువ గండి పడడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ..... ఇందుకు అధికారులు స్పందించాలని కోరుతున్నారు...

## ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్స్ మహోత్సవ్ 2కే25.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):అద్భుత ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు.వివిధ రాష్ట్రాల నుంచి 50 వేల మందికి పైగా హాజరైన విద్యార్థులు..చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవం గురువారం వైభవంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ అండ్ ప్లేబాక్ సింగర్ ఎస్.ఎస్.థమన్ మాట్లాడుతూ జీవితంలో ఏవైనా కొత్తవి నేర్చుకోవడానికి ఆలస్యం చేయరాదని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒకటి సాధించేలా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులు జీవితంలోని ప్రతి దశను, ప్రతి నిమిషాన్ని ఆస్వాదించి విజయతీరాలకు చేరాలన్నారు. విద్యార్థులు చదువుకే పరిమితం అవ్వకుండా యోగ, సంగీతం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ముందు వరుసలో ఉండాలన్నారు. ఫిబ్రవరి 15న విజయవాడలో జరగనున్న ఎన్టీఆర్ ట్రస్ట్ చారిటీ షోలో పాల్గొనాలని విద్యార్థులను కోరారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్టను నిర్వహించారు.ఏదో ఒక గేమ్ ఆడండి : మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి.విద్యార్థులందరూ ప్రతిరోజు ఏదో ఒక గేమ్ ఆడాలని మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఫిజికల్ ఫిట్నెస్కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రోజులో కనీసం ఒక గంటైనా గ్రౌండ్లో ఆటలు ఆడాలన్నారు. వాకింగ్, స్విమ్మింగ్, డాన్సింగ్ లేదా జిమ్లోనైనా పాల్గొనాలన్నారు. యువతలో అంతర్లీనంగా సృజనాత్మక శక్తులు ఉంటాయని, ఈ సృజనాత్మకతను వెలికి తీయడానికే ఈ మహోత్సవాలన్నారు. చదువు అంటే పుస్తకాలు ఒక్కటే కాదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పాఠ్యాంశాలేనన్నారు. యువత తమ సహజ శక్తులను దేశ ప్రయోజనాలకు ఉపయోగించాలన్నారు. లిలివారే త్వరగా స్థిరపడుతారు : విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య.విజ్ఞాన్స్ యూనివర్సిటీ గడిచిన 18 సంవత్సరాల నుంచి ఎప్పుడూ ఆగకుండా విజ్ఞాన మహోత్సవాన్ని నిర్విరామంగా చేస్తున్నామని తెలియజేసారు. విద్యార్థులు ఫిజికల్గా ఫిట్గా ఉన్నట్లైతే మెంటల్గా స్ట్రాంగ్గా ఉంటారని తెలిపారు. మహోత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎవరైతే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారో వారే అందరికంటే ముందుగా జీవితంలో స్థిరపడుతారని పేర్కొన్నారు.లిలినేడు సందడి చేయనున్న సినీతారలు. రెండో రోజు మహోత్సవ్లో భాగంగా నేడు జరిగే కార్యక్రమానికి ఇండియన్ యాక్టర్, డైరక్టర్, స్క్రీన్ రైటర్, హీరో విశ్వక్ సేన్, హీరోయిన్ ఆకాంక్ష శర్మ, యాక్టర్ అభిమన్యు సింగ్ విచ్చేయనున్నారు.80 ఈవెంట్ల నిర్వహణ.విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్లో మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించారు. తొలుత నిర్వహించిన స్పోర్ట్స్ ఫీట్లో వాలీబాల్, బాస్కెట్బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్, ఫుట్బాల్, హాకీ, తైక్వాండో, ఖోఖో, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, యోగాసన వంటి తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు ప్రారంభించారు. వీటితోపాటు మ్యూజిక్, లిటెరరీ, స్పాట్లైట్, డాన్స్, డ్రమాటిక్స్ అండ్ ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్స్, థియేటర్ ఆర్ట్స్ వంటి తదితర రంగాలను కలుపుకుని సాంకేతిక, సాంస్కృతికాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలను ప్రారంభించారు.లిలిఅలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు.మహోత్సవ్%-%2కే25 సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం, యోగాతోనే సాధ్యమని చూపించిన నృత్య ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన " క్రాకర్స్ షో" ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు రంపచోడవరం చింతూరు డివిజన్లలో 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు సబ్ కలెక్టర్ కల్పశ్రీ



రాజవొమ్మంగి,రంపచోడవరం, (జనం రిపోర్టర్ ):: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నావని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ పేర్కొన్నారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులతో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ పూర్వపు ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన పట్టభద్రుల ఎన్నికలు నిర్వహించేందుకు రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్లో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మొత్తం 12 పోలింగ్ కేంద్రాలలో 4664 మంది పట్టభద్రుల ఓటర్లు కలరని ఆమె తెలిపారు. మొత్తం 7 జోన్లు అదేవిధంగా 7రూట్లుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, గంగవరం, అడ్డతీగల, వై రామవరం, రాజవొమంగి, చింతూరు, యాటపాక, కూనవరం, వి ఆర్ పురం మండల కేంద్రాలలో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ అదేవిధంగా వైరామవరం మండలం ఏగో ప్రాంతం అయినటువంటి డొంకరాయిలో ఒక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈనెల10వ తేదీ న చివరి రోజు నామినేషన్ స్వీకరణ, 11వ తేదీన స్క్రూట్ ని , ఈనెల 13వ తారీఖున నామినేషన్ విత్డ్రాలు, ఈనెల 27వ తేదీన ఉదయం 08:00 గంటల నుండి సాయంకాలం 04:00 గంటల వరకు శాసనమండలి ఎన్నికలు పోలింగ్ జరుగుతుందని అదేవిధంగా ఎన్నికలు అనంతరం రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రిసెప్షన్ సెంటర్లో ఎన్నికల బాక్సులు తీసుకొని అనంతరం ఏలూరుకు ప్రతిష్టాత్మకమైన భద్రత వలయంలో తరలించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా మార్చి మూడవ తేదీన ఏలూరులో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చినప్పుడు నుండి ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా మీటింగులు జరుపుకోవాలని అనుకుంటే 48 గంటలకు ముందు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. ఒకే రోజు రెండు పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయని అదేవిధంగా ఒక్కొక్క పార్టీ వారు ఒక్కొక్క రోజు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని వివిధ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులకు ఆయన తెలియజేయడం జరిగింది. ఎన్నికల నిబంధనలు అన్ని పార్టీలకు వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా అదేవిధంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక నిఘ ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో రంపచోడవరం తాసిల్దార్ పి.రామకృష్ణ,పెంటపాటి అనంత మోహన్, బుద్ధ వెంకన్న బాబు, కొమ్మిశెట్టి బాలకృష్ణ, చోళ. బొజ్జి రెడ్డి, బాలు రెడ్డి, యం. వాణిశ్రీ, చుక్క సంతోష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ ఎన్ వివి సత్యనారాయణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## గోలి వాడ పార్వతి పంప్ హౌస్ లో ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికునికి రూ.13 లక్షల నష్టపరిహారం....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 06.గురువారం గోలి వాడలోని పార్వతీ పంప్ హౌస్లో బోర్వెల్ లో ఇరుక్కున్న పంపును వెలికితీస్తున్న క్రమంలో, ప్రమాదవశాత్తు కొక్కెం తగిలి గుండబోయిన సంపత్ అనే కార్మికుడు చనిపోవడం జరిగింది. చనిపోయిన సంపత్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోస్టుమార్టం జరిగేది లేదని, గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దావఖానాలో కుటుంబ సభ్యులు, వారి మిత్రులు, కాంగ్రెస్, సిఐటియు నాయకులు అర్ధరాత్రి వరకు ఆందోళన చేయడం జరిగింది. చివరికి, పంప్ హౌస్ను నిర్వహణ చేపడుతున్న కాంట్రాక్టర్ మేఘ ఇంజనీరింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ యాజమాన్యం పోలీసుల సమక్షంలో చర్చలు జరిపింది. సుదీర్ఘ చర్చల అనంతరం చనిపోయిన సంపత్ కుటుంబానికి 13 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా గా, 2025 ఫిబ్రవరి 20 తారీకు లోపల చెల్లిస్తామని, దహన ఖర్చులకు ఒక లక్ష



రూపాయలు ఇస్తామని, అతని భార్యకు తగిన ఉద్యోగం కల్పించడానికి యాజమాన్యం అంగీకరించడంతో ఒప్పందం కుదిరింది. ఎం.ఈ.ఐ.ఎల్ యాజమాన్యవారు దహన ఖర్చులకోసం వెంటనే లక్ష రూపాయలు సంపత్ భార్య గుండబోయిన స్వప్న కి చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చనిపోయిన సంపత్ కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆదుకోవడానికి జరిగిన శాంతియుత ఆందోళనకు సహకరించిన పోలీసులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, పూదరి సత్తయ్య గౌడ్, సిఐటియు నాయకులు ఎన్ బిక్షపతి, ఎం రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, ఎం ఈ ఐ ఎల్ యాజమాన్య ప్రతినిధులుగా ఎజిఎం బి మురళీకృష్ణా రెడ్డి, సైట్ ఇన్చార్జి రమేష్, సంపత్ స్వగ్రామం దామెర కాంగ్రెస్ నాయకులు కడారి రాజేందర్, ఠాకూర్ రామ్ సింగ్ లతోపాటు పంప్ హౌస్ లో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్వగ్రామం నుండి వచ్చిన బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నూరు శాతం పన్నులు వసూళ్లు చేయాలి.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో 2025- 26 సంవత్సరమునకు సంబంధించిన పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు సిబ్బందికి సూచించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరమునకు 5.70.40.910 కోట్లు వసూళ్లకు గాను 3.48.68.750 కోట్లు వసూళ్లు అయ్యాయని ఆయన పేర్కొన్నారు. సచివాలయ, మున్సిపల్ సిబ్బంది



సమన్వయంతో మిగతా ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను ,నీటి కుళాయిల పన్ను, వ్యాపార సముదాయాల పన్ను ,తదితరాలను వెంటనే వసూళ్లు చేయాలని ఆయన సూచించారు. సచివాలయాల వారీగా ఎవరి టార్గెట్లు వారు పూర్తిచేసి పురపాలక సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేరుపాలెం నార్త్ లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన



మొగల్తూరు ఫిబ్రవరి 06జనం రిపోర్టర్: ప్రస్తుతం ఎమ్మెల్సీ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఎన్నికల నిబంధనలను ప్రభుత్వ అధికారులు ఉల్లంఘిస్తున్నారు. మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామ సచివాలయ అధికారులు ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారు. గ్రామ సచివాలయం ఎదుట ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముసుగు కప్పలేదు. అదే మాదిరిగా వైసీపీ ప్రభుత్వంలో సచివాలయం పైన గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలు కూడా సచివాలయ అధికారులు తొలగించలేదు. దీనిని బట్టి




చూస్తే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో గుర్తించవచ్చు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలపై కూడా సచివాలయ అధికారులకు అవగాహన లేదా, లేక కోడ్ ఉల్లంఘనకు పాల్పడినా తమకేది కాదని భావిస్తున్నారా అనేది ఎన్నికల అధికారులు తేల్చాల్సి ఉంది. మరో ప్రక్క చూస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తుంది. ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అనే విషయాన్ని కూడా సచివాలయ అధికారులు మరిచిపోయి ఇంకా తమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేనని అధికారులు భావించడం కొసమెరుపు. ఇప్పటికైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై ఎన్నికల కమిషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## వివిధ డివిజన్ లలో మురుగు నీటి కాలువలను వ్యర్థాలను వెంటనే తొలగించాలి....

### రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్జె.అరుణ శ్రీ....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 06.గురువారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో పలు సమస్యలను ప్రత్యక్షంగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఎఫ్ ఎ సి, శ్రీమతి జె.అరుణశ్రీ పరిశీలించారు. 23వ. డివిజన్ భీమునిపట్నంలో కాలువల్లో ఉన్న వ్యర్థాలను యంత్రాలతో శుభ్రం చేయించాలని అన్నారు.టీచర్స్ కాలనీ



పార్క్, కాలనీలో గుంతలోని మురుగు నీటి కాలువలను వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.బస్ స్టాండ్ ఆవరణలోని నైట్ షెల్టర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు ఉన్నారు.

## పలు పాఠశాలలు తనిఖీ చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని లాగరాయి ఎంపిపి స్కూల్,జిల్లా పరిషత్ హైస్కూల్,చెరుకుంపాలెం ఎంపిపి స్కూల్స్ ను గురువారం తనిఖీల్లో భాగంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి అంబెడ్కర్ ఎన్రోల్మెంట్ రీ వెరిఫికేషన్ చేయడం జరిగింది టీచర్స్ విద్యార్థులు హాజరు నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎ సత్యనారాయణ,ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు,ఎంఇఓ 2 సూరారెడ్డి,సిఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు

## వాసవి కన్యాపరమేశ్వరి దేవాలయంలో కూచిపూడి నాట్య ప్రదర్శన



బాపట్ల (జనం రిపోర్టర్ ):చిన్నారుల నృత్య ప్రదర్శన స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి గుడినందు జరిగింది. కూచిపూడి నృత్యము నేర్చుకుంటున్న చిన్నారులు శ్రీశైలం దేవస్థానం ఆహ్వానము మేరకు దేవస్థానం నందున్న కళావేదిక నందు కూచిపూడి నృత్య ప్రదర్శన ఘనంగా జరిగింది. చక్కగా నృత్యం చేసిన చిన్నారులను, శిక్షకురాలు ఓంకారేశ్వరి ని ప్రజా సంబంధాల అధికారి శివారెడ్డి అభినందించారు. శివారెడ్డి మాట్లాడుతూ ఈ సాంప్రదాయ కూచిపూడి నృత్యము నేర్చుకొనడం వలన పిల్లలలో మంచి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసము, మానసిక ఒత్తిడి ని తట్టుకొనే శక్తి వస్తుందని అన్నారు. చక్కని కార్యక్రమం చేసిన నృత్య బృందానికి మోమేంటో, సర్టిఫికేటు , దర్శనం ప్రసాదం అందించారు .శిక్షకురాలు ఓంకారేశ్వరి చిన్నతనం నుంచి కృష్ణా జిల్లా కూచిపూడి లో వేదంతం రాధేశ్యాం వద్ద తెలుగు సంప్రదాయ నృత్యమైన కూచిపూడి నృత్యమును అభ్యసించి, నటరాజ కూచిపూడి నాట్యానిలయం ను స్థాపించి గత 20 సం.గా పట్టణంలోని వాసవి కన్యా పరమేశ్వరి ఆలయం లో కూచిపూడి నృత్యము నందు శిక్షణ ఇస్తున్నాను.శ్రీమతి ఓంకారేశ్వరి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక మైన రాష్ట ఉగాది పురస్కా రంతోపాటు మరెన్నో అవార్డులు అందుకున్నాను.అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని శిక్షకురాలు శ్రీమతి ఓంకారేశ్వరి అన్నారు. సంప్రదించ వలసిన నెంబర్. 70134 63637

## బదిలీపై వెళ్లిన సిబ్బందికి ఘనంగా సత్కారం, వీడ్కోలు..



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 6 జనం రిపోర్టర్ : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ అధ్యక్షతన డాక్టర్ అనిల్ కుమార్ వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఇబ్రహీంపట్నం గారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసి పదోన్నతి పై వెళ్లిన, బదిలీపై వెళ్లిన సిబ్బందికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వృత్తిపరంగా అంకితభావంతో పనిచేసినప్పుడే మనకు మంచి గుర్తింపు లభిస్తుందని ఈ శాఖలో మనకు ఉద్యోగం దొరకడం ఒక వరంగా భావించి ఉద్యోగ బాధ్యతలతో పాటు సేవ దృక్పథంతో కూడా పనిచేసే అవకాశాన్ని మనకు లభించడం మన అదృష్టమని కష్టపడి పని చేసినప్పుడే మనకు ఎక్కడైనా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.డాక్టర్ ఎన్ శ్రీనివాస్ జిల్లా ఉపవైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇబ్రహీంపట్నంలో జిల్లాలో మంచి గుర్తింపు ఉందని అన్ని జాతీయ కార్యక్రమాల్లో ప్రగతిని సాధించిన పి.హెచ్.సి గా ఇబ్రహీంపట్నం మరియు వేముల కుర్తి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికెట్ సాధించడంలో సిబ్బంది పాత్ర గురించి ప్రశంసించారు. అలాగే క్షయ నివారణ కార్యక్రమంలో కూడా ఈ పి హెచ్ సి మంచి ప్రగతి సాధించిందని జాతీయ కార్యక్రమాల అమలులో భవిష్యత్తులో ఇదేవిధంగా ప్రగతిని సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలని అన్నారు. బదిలీపై వెళ్లిన చిలివేరు ఉదయ్ ప్రసాద్ సీనియర్ ఫార్మసిస్ట్, విజయ రాణి సీనియర్ అసిస్టెంట్, ఉష సూపర్వైజర్, లలిత ఏ ఎన్ ఎం ని మరియు పదోన్నతి పై వెళ్లిన సత్యనారాయణ అసిస్టెంట్ మలేరియా అధికారి, తుంగూరి వెంకటేశం ఎం ఏస్ డబ్ల్యూ , సూపర్వైజర్ మహేశ్వరి ని డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్ కుమార్, యన్ హెచ్ ఎం డి పి ఓ రవీందర్, సి హెచ్ ఓ రామ్మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీధర్, సి హెచ్ ఓ విజయభాస్కర్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, పి హెచ్ ఎన్ హేమలత, సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్, సూపర్వైజర్ శ్రీనివాస్ ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎమ్ లు ఆశాలు పాల్గొన్నారు.

## : మందకృష్ణ మాది గా ఆధ్వర్యంలో



నార్పల,(జనం రిపోర్టర్ ):హైదరాబాద్ లో జరుగు మాదిగల లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమానికి 10 డప్పులను నార్పల మండల ఎమ్మార్పీఎస్ సోదరులకు తమవంతుగా అందజేసి, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ సోదరులతో డప్పు కొట్టిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)

## మెగా వైద్య రక్తదాన శిబిరం

## అల్ హాది వెల్ఫేర్, హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో




నందలూరు,(జనం రిపోర్టర్ ):మండలంలోని అల్ హాది వెల్ఫేర్, హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కువైట్ ప్రవాస నందలూరు యూత్ సహకారంతో 9 వ తేదీ ఆదివారం నందలూరు బస్టాండ్ సమీపం లోని వైయస్సార్ విగ్రహం వద్ద ప్రముఖ వైద్యుల చేత మెగా వైద్య, రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఇబ్రహీం, అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ నజీర్, జిల్లా సలహాదారుడు షేక్ కరిముల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో చిన్న పిల్లలకు, వయోవృద్ధులకు, కంటి సమస్యలకు, కీళ్ల సమస్యలకు, కిడ్నీ సంబంధిత సమస్యలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పరీక్షలతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కడపకు చెందిన ప్రముఖ కీళ్ల వైద్యులు డాక్టర్ జహంగీర్, కంటి వైద్యులు డాక్టర్ ఆసిఫ్, చిన్నపిల్లల స్పెషలిస్ట్ సయ్యద్ ఫరూక్ హుస్సేన్, మధుమేహ సమస్యలకు డాక్టర్ జయ భాస్కర రావు, కిడ్నీ సంబంధిత వైద్యులు డాక్టర్ సతీష్ రెడ్డి, ఎండి జనరల్ డాక్టర్ రబ్బాని పర్యవేక్షణలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులతో పాటు వైద్యుల సూచన మేరకు ఈసీజీ వంటి పరీక్షలు కూడా ఉచితంగా చేస్తామన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మురుగు నీరు సాఫీగా ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో పూడిక తొలగించాలి....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 06. మురుగు నీరు సాఫీగా ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో పూడిక తొలగించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్, ఎఫ్ ఎ సి జె. అరుణ శ్రీ ఆదేశించారు. గురువారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో పర్యటించారు. ముందుగా 23వ. డివిజన్ భీముని పట్నం సందర్శించి మురుగు నీటి కాలువను పరిశీలించారు. మురుగు నీటి కాలువల్లో యంత్రాలతో శుభ్రం చేయడానికి వీలుగా కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగి%శీ%చి, పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం 25వ. డివిజన్ టీచర్స్ కాలనీ లో పర్యటించారు. టీచర్స్ కాలనీ లో ఉన్న పార్క్ ను పరిశీలించారు. పార్క్ లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పార్క్ లో



చెత్త వేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పరిసరాల వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పార్క్ లో మొక్కల సంరక్షణ, భద్రత చూడడానికి సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. మురుగు నీటి కాలువను శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మించుకోకుండా నేరుగా కాలువల్లో మల వ్యర్థాలు వదులుతున్న వారికి హెచ్చరిక నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆ తరువాత శారదా నగర్ నర్సరీ సందర్శించారు. నర్సరీ లలో పెరుగుతున్న మొక్కల వివరాలు తెలిపే బోర్డులను ప్రదర్శించాలని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. వచ్చే వర్షాకాలంలో నాటడానికి అవసరమైన మొక్కల జాబితా ఇప్పుడే తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం గోదావరి ఖని బస్ స్టాండ్ వద్ద ఉన్న నైట్ షెల్టర్ సందర్శించారు. షెల్టర్ లో భద్రత కోసం సి సి కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. షెల్టర్ ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని ఫ్యాన్లు , విద్యుత్ దీపాలు పని చేసేలా చూడాలని అన్నారు. నైట్ షెల్టర్ ఏర్పాటు చేసిన ప్రయోజనం నెరవేరడానికి ఎవరినీ ఎక్కువ రోజులు ఉంచ రాదని , తాత్కాలిక బస కోసమే ఉపయోగించాలని ఆదేశించారు.ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , డి ఇ జమీల్ , ఎ . ఇ. తేజస్విని , మెప్మా టి . ఎం. సి . మౌనిక ఉన్నారు.

## పద్మశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగ అన్న, టీం నార్పల



నార్పల(జనం రిపోర్టర్ ):హలో మాదిగ చలో హైదరాబాద్ వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని టిడిపి ఆకులు బాబు డప్పులు ఇవ్వడం జరిగినది మాతోపాటు డప్పు కొట్టడం జరిగినది జై మాదిగ జై జై మాదిగ మందకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలి ఎమ్మార్పీఎస్ నార్పల కమిటీ నార్పల ఎమ్మార్పీఎస్ సింగనమల ఇంచార్జ్ రంగాపురం పుల్లప్ప మాదిగ టిడిపి మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్ నార్పల వర్ధిల్లాలి ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి నాయకత్వం వర్ధిల్లాలి మీ,,,,,, నార్పుల మండల అధ్యక్షులు ఎస్ వి రమణ మాదిగ ఎమ్మార్పీఎస్ నార్పుల వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు నాగభూషణ లక్ష్మీనారాయణ బయన్న ప్రసాద్ పే లా నారాయణ

## బీసీ కులగణన చారిత్రాత్మకం.. మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..

### తెలంగాణలో పెరగనున్న బీసీల రాజకీయ అవకాశాలు..

### బీసీ లోకమంతా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటాం..

### ముఖ్యమంత్రి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..



పటాన్చెరు (జనం రిపోర్టర్ ):దేశంలో ఎక్కడ లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో నీలం మధు సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించి తెలంగాణలోని బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలామంది బీసీలు నాయకులుగా ఎదగలేకపోయారని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బృహత్ సంకల్పంతో కులగణన ని చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న రోజుల్లో బీసీ బిడ్డలంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలమంతా రుణపడి ఉంటామన్నారు.

## పండ్లతోటల రైతులను ఆదుకోవడానికి సమగ్రచర్యలు చేపట్టాలి. - సిపిఎం





నార్పల(జనం రిపోర్టర్ ):సింగనమలకంపెనీలతో ఒప్పందాలు ఉద్యావన రైతులను అదుకోలేవని సిపిఎం పార్టీ అభిప్రాయపడింది. నేడు గణేనాయక్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి. రాంభూపాల్, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడారు. అనంతపురంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉద్యానవన కన్ క్లేవ్ ఈ ప్రాంత ఉద్యానవన ఉత్పత్తుల గురించి ప్రచారానికి తోడ్పడినందుకు సిపిఎం స్వాగతిస్తుంది. అయితే పండ్లతోటలు రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు కంపెనీల ఒప్పందాలే పరిష్కారమన్నట్లు భావించడంపై సిపిఎం అభ్యంతరం వ్యక్తం చేస్తుందన్నారు. పండ్లతోటల రైతులతో విస్తృతంగా చర్చించి వారిని అదుకోవడానికి సమగ్రచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లాలో గత పది, పదహైదు సంవత్సరాల్లో వచ్చిన వరుస కరువుల వల్ల మెట్ట వ్యవసాయం తీవ్ర సంక్షోభానికి గురైంది. ఈ పరిస్థితుల్లో సాగునీటి వనరుల అభివృద్ధి లో తక్షణ ప్రత్యామ్నాయంగా మైక్రో ఇరిగేషన్ విధానం అమలులోకి వచ్చింది. ప్రభుత్వాలు సబ్సిడీతో డ్రిప్ పరికరాలు ఇవ్వడం, రాయితీలు ఇవ్వడం, ఉచిత కరెంటు, ఉపాధి హామీ చట్టం ద్వారా డ్రైలాండ్ హార్టికల్చర్ అభివృద్ధి చేయడంతో ఉద్యానపంటల సాగు పెరిగింది. దేశంలోనే మంచి రుచి కరమైన పండ్లు ఇక్కడ పండుతుండడం భౌగోళికంగా మరో గొప్ప అవకాశం, వీటన్నింటివల్ల తక్కువ కాలంలో అరటి, ఎండుమిర్చి, చీని, టమోటా, మామిడి లాంటి పంటలు ఒకో పంట పదివేల హెక్టార్లకు పైగా సాగుకావడం జరుగుతుంది.బుధవారం జిల్లాలో జరిగిన పార్టికల్చర్ కనెక్లేవ్ ద్వారా పండ్ల తోటల రైతులను సమగ్రంగా ఆదుకోవడానికి బదులు కంపెనీలు, ఒప్పందాల చుట్టూ తిప్పారు. వందకు పైగా కంపెనీలు వస్తాయని ఆశిస్తే కేవలం ఏడు కంపెనీలు మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ కార్యక్రమం ప్రచారానికి ఉపయోగపడిందే తప్ప రైతుల సమస్యలకు పరిష్కారం చూపలేదన్నారు. కంపెనీల ఒప్పందాలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ వ్యవసాయ విధానంలో భాగం. వీటివల్ల కంపెనీలు బాగుపడుతాయే తప్పా రైతులకు మేలు జరగదన్నారు.ఉద్యానపంటల రైతులను అదుకోవడానికి క్రింది ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.డ్రిప్, స్పింక్లర్ల సబ్సిడీ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం నిలిపివేసింది. పది ఎకరాల వరకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు ఇవ్వాలని రైతులు కోరుకుంటున్నారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వం ఐదు ఎకరాలకు 70 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది. డ్రిప్ పరికరాల మీద కొత్తగా 12 శాతం జీఎస్టీ విధించడంతో రైతులకు వాస్తవంగా అందుతున్న సబ్సిడీ 58 శాతం మాత్రమే. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి డ్రిప్ పై జీఎస్టి రద్దు చేయించాలి. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ అమలు చేయాలి.. ఉద్యానపంటల సాగుకు ప్రభుత్వాలు రాయితీ కింద అరటి ఒక హెక్టార్కు రూ.30,739, డ్రాగాన్ఫ్రుట్కు 30వేలు, మామిడికి రూ.7,980లు ఇలా అనేక పంటలకు రాయితీలు ఇచ్చేవారు. అయితే 2023 తర్వాత ఈ రాయితీలను నిలిపివేసారు. వీటిని వెంటనే పునరుద్ధరించాలి. స్థానిక మార్కెట్ లేకపోవడం పండ్లతోటల రైతులు ఎదుర్కొంటున్న అతి ముఖ్య సమస్య, దీనికి కంపెనీల ఒప్పందాలు, విదేశీ ఎగుమతులు పరిష్కారం కావు, వంటల ఆధారిత చిన్న, మధ్యతరహా పరిశ్రమలను జిల్లాలో ఏర్పాటుకు ప్రత్యేక రాయితీలు, సౌకర్యాలు కలిపించాలి. వీటివల్ల రైతులకు స్థానికంగా మార్కెట్ అందుబాటులోకి రావడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రభుత్వం చెప్పే జివిఎ కూడా పెరుగుతుంది.. జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధికి నిధులు పెంచడం ద్వారా ఉద్యానపంటల సాగు ప్రభుత్వం నిర్ణయించుకున్నా లక్ష్యంకంటే వేగంగా పెరుగుతుంది. ముఖ్యంగా హంద్రీనీవా కాలువ వెడల్పు, తుంగభద్ర కాలువ ఆధునీకరణ పనులకు అత్యంత ప్రాధాన్యత,ఇవ్వాలని వారు కోరారు.నమస్కారాలతో...వి. రాంభూపాల్రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుఓ. నల్లప్పజిల్లా కార్యదర్శి

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

పెద్దవడుగూరుచిత్తూర్ జిల్లా ఎస్పీ సూచనలను అనుసరించి వి.ఎన్. మణికంత చందోలు, ఐపిఎస్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మద్యం తాగి డ్రైవింగ్‌కు వ్యతిరేకంగా కఠినమైన ప్రచారం చేశారు. డ్రైవ్ సమయంలో, 18 మంది నిబంధనలు ఉల్లంఘించిన వారిని పట్టుకుని కోర్టు ముందుకు తీసుకువచ్చారు. గౌరవనీయ న్యాయమూర్తి కుమ్. ఉమాదేవి ప్రతి అపరాధిపై ? 10,000 జరిమానా విధించింది, దీని ఫలితంగా మొత్తం జరిమానాలు 1,80,000. ఈ చొరవ రహదారి భద్రతను ప్రోత్సహించడానికి మరియు ట్రాఫిక్ ఉల్లంఘనలను నివారించడానికి చిట్టూర్ పోలీసుల అంకితభావాన్ని హైలైట్ చేస్తుంది.

## ముఖ్య మంత్రికి రెడ్డికి హర్షం వ్యక్తం చేసిన బీసీలు

(నెల్లికుదురు :మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో ఈ రోజు మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటించడంపై బీసీలు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లికుదురు మండల మాజి ఎంపిపి గోగుల మల్లయ్య పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బిసి జనాభా ఎక్కువగా ఉన్న వారికి రిజర్వేషన్ లేకపోవడం వలన బీసీలు అనేక రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన పై రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థిక అసమానతలు సమాజ స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రిజర్వేషన్ ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా వారు అన్నారు.అనేక ప్రభుత్వాలు వచ్చిన బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకున్నారు తప్ప ఏ రోజు ఏ ప్రభుత్వం కూడా గుర్తించలేదని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండలం అధ్యక్షులు వరిపల్లి ఉప్పలయ్య,అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ఆరెకటిక 22వ వార్షికోత్సవం పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచిన ఆరెకటిక టిడిపి రాష్ట్ర కన్వీనర్ హరికృష్ణ రావు

పెద్దవడుగూరు:గుత్తి మండలం ఆర్ఎస్ లో ని శ్రీ సునామ జకనీ మాత శ్రీ మల్కుమా జగనీమాత అమ్మవార్ల 22వ వార్షికోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరెకటిక టిడిపి రాష్ట్ర కన్వీనర్ హరికృష్ణ రావు మాట్లాడుతూ ఐదు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడం జరిగింది.1. రాష్ట్ర అరెకటిక కార్పోరేషన్ చైర్మెన్ మరియు డైరెక్టర్స్ పదవులు వెంటనే ప్రకటించాలి.2. రాష్ట్ర అరెకటిక కార్పోరేషన్ జనాభా ప్రతిపతికన నిధులు కేటాయించాలి.3. రాష్ట్ర ఆరెకటిక కార్పోరేషన్ చైర్మెన్ మరియు డెరెక్టర్ పదవులలో హిందు అరెకటిక కులస్థులను మాత్రమే నియమించాలి.4. అఖిల భారత అరెకటిక (ఖాటిక్) కులదేవతలు అయిన శ్రీశ్రీశ్రీ సునామ జట్నీ మాతా శ్రీ మల్కమ్మజట్టి మాతా అమ్మవార్ల దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు ఏర్పాటు చేయాలి.5. రాష్ట్రంలో అరెకటిక (ఖాటిక్) కులం ప్రస్తుతం మన రాష్ట్రంలో బి.సి-డి నందు నమోదు అయి ఉన్నది. ఉత్తరాది రాష్ట్రాలలో యస్.సి.లు గా వున్నందువల్ల కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అరెకటికలను యస్.సి. జాబితాలోకి చేరుస్తామని బి.సి. డిక్టరేషన్ లో ఇచ్చిన హామిని అమలు చేయాలి.మేము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందు కుల వ్యవస్థలో అరెకటికట కులం అయి బి.సి-డి క్రింద నమోదు అయి ఉన్నాయి. మా అరెకటిక కులస్తులకి ఎలాంటి ప్రత్యేక సహాయము అందక మేము గ్రామాలలో మా కుల వృత్తి అయిన చిన్న చిన్న మటన్ షాప్స్, చికెన్షాప్లను నిర్వహించుకొనుచు దుర్భరమైన జీవితము గడుపుచున్నాము. మాపిల్లలకి మెరుగైన విద్యను కూడా అందించలేక పోవుచన్నాము. రాష్ట్ర ప్రభుత్వము మా అరెకటిక కార్పోరేషన్ ను ఏర్పాటు చేసినది. గత ప్రభుత్వములో ఎలాంటి నిధులు కేటాయించలేదు. కావున తమరు

## ఇందిరమ్మ కాలనీలో దొంగతనం..

చీపురుపల్లి :నియోజకవర్గం గరివిడి పట్టణ ఇందిరమ్మ కాలనీలో బాసిన సతీష్ (తండ్రి పేరు సన్యాసిరావు) ఫిబ్రవరి 2వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి ఫిబ్రవరి 5వ తేదీ రాత్రి 8గం.లకు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి ద్వారం ముందు గ్రిల్స్ తాళం విరగ్గొట్టి బెడ్ రూమ్ లో ఉన్న బీరువా తలుపులు బలవంతంగా తెరచి సేఫ్ లాకర్ లో పెట్టిన 2 బంగారపు ఉంగరాలు ( ఒక్కొక్కటి పావు తులం), రూ.5వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఎస్ఐ లోకేశ్వరరావు ఘటనా స్థలాన్ని, పరిసరాలను పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి హర్షం వ్యక్తం చేసిన బీసీలు

(నెల్లికుదురు (:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఈ రోజు మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటించడంపై బీసీలు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లికుదురు మండల మాజి ఎంపిపి గోగుల మల్లయ్య పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి

## పారిశ్రామిక వాడలో మత్స్యకారుల్ని ప్రత్యేకంగా పరిగణించండి... ప్రతి ఒక్కరికీ సొసైటీ సభ్యత్వాలు కల్పించండి..

### సొసైటీ సభ్యత్వాలు లేక పథకాల లబ్ధి కోల్పోతున్న మత్స్యకారులు..

### పాశమైలారం పరిశ్రమల కాలుష్యం వల్ల ఇస్నాపూర్ చెరువులు విషపూరితంగా మారి మత్స్యకారులకు జీవనోపాధి సమస్య..

### మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లిన నీలం మధు ముదిరాజ్..

### సానుకూలంగా స్పందించి విచారణ జరిపి నివేదిక ఇవ్వవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చిన మంత్రి..

### జిన్నారం మండలం కొడకంచి ఆదినారాయణ స్వామి జాతర మరియు ఇస్నాపూర్ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు రావాలని ఆహ్వానం..







పటాన్ చెరు (జనం రిపోర్టర్ ):పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని ఇస్నాపూర్ గ్రామ మత్స్యకారులను ప్రత్యేకంగా పరిగణించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కోరారు.గురువారం ఇస్నాపూర్ మత్స్యకార సోదరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ఎన్విరాన్మెంట్ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి మత్స్యకారుల సమస్య పై వినతి పత్రం అందించారు. అనంతరం ఈనెల 8వ తేదీన జిన్నారం మండలం కోడకంచి ఆదినారాయణ స్వామి జాతర మరియు ఈనెల 21వ తేదీన ఇస్నాపూర్ పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక వాడలో వెలువడుతున్న కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో చెరువులు విషపూరితంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థ జలాలు చెరువులో కలవడం వల్ల ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా చెరువులలో చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఏ ఏ పరిశ్రమల ద్వారా చెరువులకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా విచారణ జరిపి నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని చెరువుల్లో కాలుష్యం వల్ల చేపల పెంపకానికి అనువుగా లేకపోవడంతో ఇక్కడ మత్స్యకార సభ్యులకు సొసైటీలో సభ్యత్వం కల్పించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన వాపోయారు. దీంతో ఇక్కడ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలలో అర్హత సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇస్నాపూర్ మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని మరియు పరిశ్రమల నుంచి ప్రతి సంవత్సరం నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ సంబంధిత విజ్ఞప్తి పత్రంపై వెంటనే సంతకం చేసి పీసీబీ అధికారులకు విచారణ జరిపి నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశాలిచ్చారు, పారిశ్రామిక వాడలోనీ మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం, గుమ్మడిదల మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, నర్సింగ్ రావు, ప్రతాప్ రెడ్డి,మాణిక్ రావు, నారబోయిన శ్రీనివాస్, వీర్నాల సత్యనారాయణ, సుంకర బోయిన మహేష్,కొడకంచి ఆలయ అర్చకులు, ఇస్నాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నే రాఘవేందర్,ఉళ్ళ శంకర్, ప్యాట నర్సింలు,యాదగిరి, పెంటయ్య, గోపాల్,రాజు, సోములు, మనోహర్, దశరథ్,రవి తదితరులు పాల్గొన్నారు.

## నామినెటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్

### ఎపి కేబినెట్ కీలక నిర్ణయం



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ ఈ ఉదయం 11 గంటలకు భేటీ అయ్యింది. ఈ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం నిర్ణయం తీసుకుంది. నామినెటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కలిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఏపీ నాలెడ్జ్ సొసైటీ కేపాసిటీ బిల్డింగ్ 2025కు ఆమోదం తెలిపింది. పట్టాదార్ పాస్‌పుస్తకం చట్ట సవరణకు ప్రతిపాదనపై.. గాజువాక రెవెన్యూ పరిధిలో భూములు, నిర్మాణల క్రమబద్ధీకరణపై ప్రతిపాదనలపై చర్చ జరుగుతోంది. అదేవిధంగా సాంకేతిక విద్య, ఐసెట్, లా సెట్ పరీక్షలు నిర్వహణ ఒక విద్యా మండలి ప్రత్యేక కమిషనర్ రేటుకు అప్పగించే అంశంపై చర్చిస్తున్నారు. ప్రస్తుతం క్యాబినెట్ సమావేశం కొనసాగుతోంది.

## అప్పుల్లో చంద్రబాబు రికార్డు బద్ధలు : జగన్



తాడేపల్లి : అప్పుల్లో చంద్రబాబు రికార్డు బద్ధలు కొట్టారనిమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యయలంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 9 నెలల్లో చేసిన అప్పులు రికార్డు బద్ధలు కొట్టాయని తెలిపారు. బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80 వేల కోట్లు.. అమరావతి పేరు చెప్పి చేసిన రూ.52 వేల కోట్లు అప్పు చేశారన్నారు. మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా మరో రూ.8 వేల కోట్ల అప్పు.. ఏపీఎండీసీ ద్వారా మరో 5 వేల కోట్ల రూపాయల అప్పు.. మొత్తంగా 1 లక్ష 45 వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని.. అన్ని అప్పులు చేసినా.. బటన్‌లు నొక్కారా? పేదలకు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. గతప్రభుత్వం తీసుకొచ్చిన రైతు భరోసా, వసతి దీవెన పథకాలు నిలిచిపోయాయని.. మత్స్యకార భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, జగనన్న చేదోడు, లా నేస్తం.. ఇలా పథకాలన్నీ పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గన్నవరంలో విమానాల ల్యాండింగ్‌కు అంతరాయం



విజయవాడ : విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో దట్టమైన పొగ మంచుతో పలు విమానాల ల్యాండింగ్‌కు అంతరాయం ఏర్పడింది. హైదరబాద్ నుంచి వచ్చిన విమానం అర గంటకు పైనే గాల్లో చక్కర్లు కొట్టి.. ల్యాండింగ్‌కు అనుకూలించక పోవడంతో తిరిగి హైదరాబాద్‌కు వెళ్ళింది. అలాగే, చెన్నై నుంచి వచ్చిన మరో ఇండిగో విమానంతో పాటు ఢిల్లీ నుంచి గన్నవరం రావాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం సైతం గాల్లో కాసేపు తిరిగడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ విమాన సర్వీసులను దారి మళ్లించినట్టు అధికారులు పేర్కొన్నారు.

## భారతీయుల బహిష్కరణపై చేతులకు సంకెళ్లతో ప్రతిపక్ష ఎంపీల నిరసన



న్యూఢిల్లీ : అమెరికా నుంచి వందలాది మంది భారతీయుల్ని బహిష్కరించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ అంశంపై పార్లమెంటులో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు వెలుపల గురువారం ప్రతిపక్ష ఎంపీలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అమృత్‌సర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి గుర్జీత్ సింగ్ ఔజ్లా ఆందోళనం వ్యక్తం చేశారు. భారతీయుల్ని మిలటరీ విమానంలో తీసుకొచ్చిన పద్ధతి తప్పు. వారికి అవమానం జరిగింది. భారతీయుల్ని పంపిస్తారని కేంద్ర ప్రభుత్వానికి ముందే తెలిస్తే.. వారిని తీసుకురావడానికి వాణిజ్య విమానాన్ని పంపాల్సింది అని గుర్జీత్ సింగ్ అన్నారు. భారతీయులు అమెరికాకు చట్టవిరుద్ధంగా వెళ్లలేదు. అక్కడి వెళ్లిన తర్వాత వారు భారీ నేరాలేమీ చేయలేదు. దీనిపై చర్చించేందుకు తాము స్పీకర్ నోటీసులిచ్చాము అని ఆయన అన్నారు. ఈ బహిష్కరణకు వ్యతిరేకంగా ఆయన చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనల్లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోసి వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపి ధర్మేంద్ర యాదవ్‌తోపాటు పలువురు ఎంపీలు పాల్గొన్నారు. అమెరికా ప్రభుత్వం చేపట్టిన ఈ అమానవీయ చర్యకు 'భారతీయులు ఖైదీలు కాదు.. మనుషులు' అని ప్లకార్డులు చేతబట్టుకుని నిరసన తెలిపారు.

## అమెరికా నుంచి భారతీయులు బహిష్కరణపై దద్దరిల్లిన పార్లమెంట్



న్యూఢిల్లీ : లఅమెరికా నుంచి భారతీయులు బహిష్కరణపై దద్దరిల్లిన పార్లమెంట్ దద్దరిల్లింది. దీంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. రెండు తర్వాత మరలా తిరిగి సభ ప్రారంభం కానుంది. గురవారం ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు వాయిదాల పర్వం కొనసాగుతోంది. నేడు లోక్‌సభ, రాజ్యసభలు ప్రారంభమైన కొద్దిసేపటికే 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. తిరిగి ప్రారంభమైనా అదే కొనసాగింది. అమెరికా నుంచి వందలాది భారతీయుల్ని బహిష్కరించడంపై సభలో ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ అంశంపై చర్చించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో గందరగోళం నెలకొంది. దీంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. సభలో ప్రతిపక్ష సభ్యులు గందరగోళం చేయవద్దని, ప్రణాళికాబద్ధంగా సభను సజావుగా నడిపేందుకు సహకరించాలని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. భారతీయులు బహిష్కరణకు గురవ్వడం అన్న అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెబుతుంది అని ఆయన అన్నారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ రాజ్యసభలో మధ్యాహ్నం 2 గంటలలోపు ప్రకటించే అవకాశం ఉంది.

## బంజార భాషకు గుర్తింపేది?



శాస్త్ర, సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన దేశంలో మాతృభాషల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఒకవైపు ప్రపంచీకరణ, సరళీకృత, ఆర్థిక విధానాలు, మరోవైపు సామ్రాజ్యవాద సంస్కృతి తాకిడికి బలవుతున్న మాతృభాషల ఉనికే లేకుండా పోతున్నది. భారత దేశంలో గల ప్రాచీన భాషల్లో బంజారభాష ఒకటి. ఈ భాషకు లిపి లేని కారణంగా నిర్లక్ష్యానికి గురవుతూ అంతరించిపోయే దశలో ఉన్నది. ఈరోజు ఆంగ్లం నేడు అంతర్జాతీయంగా రూపాంతరం చెందుతున్నది. అవసరమే కానీ, మాతృభాషపై రోజురోజుకూ మమకారం తగ్గుతున్నది. ఆంగ్లభాషపై పట్టు సాధించుకునే క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వేల సంఖ్యలో మాతృభాషలు అంతరిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. కనుమరుగయ్యే భాషల్లో బంజారాలు మాట్లాడే గోర్-బోలి భాష కూడా ఒకటి. లంబాడీ (గిరిజన) భాషకు నేటికీ గుర్తింపు లేదు, లిపి లేదు. వీరు మాట్లాడే భాషలు మౌఖికంగా నోటికే పరిమితమవడం మూలాన అత్యంత నిరాధారణకు గురవుతున్నది. పర్యవసానంగా లంబాడీ (బంజారా) తెగల ప్రత్యేక సాంస్కృతిక సాంప్రదాయాలు కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. భారత రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్‌లో పేర్కొన్న గిరిజన రాష్ట్రాల్లో 698 తెగలకు చెందిన పది కోట్ల మంది జనాభా వుంది. మన దేశంలో మొత్తం 1652 భాషలుండగా, గిరిజనులు మాట్లాడే భాషలే సుమారుగా 600 దాకా ఉన్నాయి. భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్‌లో ఇప్పటికి 22 భాషలు అధికారికంగా గుర్తించబడగా, అందులో గిరిజనులు మాట్లాడే మణిపురి, డోంగ్రీ, బోడో, కొంకిణి, సంథాలీ భాషలకు మాత్రమే చోటుదక్కింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, లాంటి రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా దాదాపుగా 20 రాష్ట్రాల్లో నివసిస్తున్న బంజారాలు దాదాపుగా 18 కోట్ల జనాభా కలిగి దేశంలో హిందీ తరువాత అత్యధికంగా తమ సంప్రదాయ భాష గోర్ బోలిని మాట్లాడుతున్నారు. కానీ అతి పెద్ద సమూహం ఉన్న లంబాడీ భాషకు రాజ్యాంగబద్ధ గుర్తింపు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నవి. ప్రస్తుతం జంజారాలు భాష ద్వారానే సంస్కృతీ, సాంప్రదాయాలు, ఆచారాలతో తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటున్నారు. కానీ పాలక వర్గాలు బంజారాలతో పాటు కొన్ని రకాల తెగల భాషలకు లిపి లేదన్న సాకుతోనే ఇతర భాష లను వారిపై రుద్దడం వల్ల వారు విద్యకు, సమగ్రాభివృద్ధికి దూరమవుతున్నారు. 1956లో హైదరాబాద్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనమై భాషా ప్రయుక్త రాష్ట్రంగా అవతరించిన తరువాత ఆదివాసీ, గిరిజన విద్యార్థుల మీద తెలుగు బలవంతంగా రుద్దబడిందనే విమర్శలు ఉన్నాయి.ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్ల క్రితం రాజీవ్ విద్యామిషన్ (ఆర్‌విఎం)ద్వారా బంజార భాషలో తెలుగు లిపితో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు వాచకాలను ముద్రించి ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి ఆయా భాషాసంబంధ బోధకులను కూడా నియమించింది. ఇలా కొంత ప్రయత్నం చేసినా, కాని కొన్ని సాంకేతిక లోపాల వల్ల నేడు పాఠశాలలు పనిచేయడం లేదు. భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గోర్-బోలిని భాషను చేర్చలన్నా ఈ డిమాండ్ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండీ ఉంది. భాషను బతికించుకోవడానికి జంజారాలు వివిధ రూపాల్లో పోరాడుతున్నా సమస్య పరిష్కరానికి నోచలేదు. బంజారా తెగ గుర్తింపు పరిరక్షణకు కీలకమైనది గోర్-బోలి భాష. అది భాష మాత్రమే కాదు అది బంజారాలకు ఆత్మవంటిది. ఒక జాతి ఎప్పుడు అయితే తన భాషను పరంపరలో మరచిపోతుందో, తదనంతర కాలంలో భాషతో పాటు జాతి కూడా అంతరించిపోతుంది. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా బంజారాల భాష పట్ల పాలకులు తగిన శ్రద్ధ వహించడం లేదనేది బంజరాల భాషను చూస్తే అర్థమవుతున్నది. ఇప్పటికైనా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 344(1), 351 ప్రకారం రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యుల్‌లో గోర్-బోలి భాషను చేర్చాల్సిన అవసరం ఉన్నది. కనుమరుగువుతున్న భాషకు తగిన ప్రోత్సాహమిచ్చి దాన్ని బతికించాలని బంజారాలు కోరుతున్నారు.

## కేన్సర్ నివారణకు అవగాహనే కీలకం



ఆధునిక జీవనశైలి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం, కాలుష్యం తదితర కారణంగా కేన్సర్ కేసులు గత దశాబ్దంలో మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పెరిగాయి. ప్రతి సంవత్సరం లక్షల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారు. పెరుగుతున్న కేన్సర్ ప్రభావంపై దృష్టిని ఆకర్షించడానికి, ఎదుర్కొనే చర్యలను ప్రోత్సహించడానికి, అవగాహన కల్పించడం, గుర్తింపు, నివారణ, చికిత్సను మెరుగుపరచడానికి ప్రతీ ఏడాది ఫిబ్రవరి 4న ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2025 థీమ్ యునైటెడ్ బై యూనిక్. ఈ దినోత్సవం 4 ఫిబ్రవరి 2000న పారిస్‌లో జరిగిన ప్రపంచ కేన్సర్ సదస్సులో నిర్ణయించబడింది. కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, కేన్సర్ గురించి అపోహలను తొలగించడం, కేన్సర్ సంబంధిత ప్రచారాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, సకాలంలో కేన్సర్‌ను గుర్తిస్తే నూటికి నూరు శాతం నయం చేయొచ్చని అవగాహన కల్పించడమే ఈ రోజు లక్ష్యం. కేన్సర్ అనేది శరీరంలోని ఏదైనా అవయవం లేదా కణజాలాన్ని ప్రభావితం చేసే వ్యాధుల పెద్ద సమూహం. ఇది అనియంత్రితంగా విభజించే కణాల అసాధారణ పెరుగుదలను సూచిస్తుంది. ఇది శరీర భాగం లేదా అవయవం లేదా కణజాలం నుండి మరొక దానికి వ్యాపించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.మానవ శరీరంలోని కణాల పెరుగుదలను ఎప్పుడు ప్రారంభించాలి? ఎప్పుడు ఆపాలి? లాంటి సూచనలను కణాలకు వాటిలోని జన్యువులు సమాచారాన్ని పంపుతాయి. ఆరోగ్యవంతమైన కణాలు ఈ సూచనలను పాటిస్తాయి. కానీ కేన్సర్ కణాలు వాటిని విస్మరిస్తాయి. సాధారణ కణాలు కేన్సర్ కణాలుగా మారినప్పుడు అవి అసాధారణంగా అనేక రెట్లుగా వ్యాప్తి చెందుతాయి. కేన్సర్లలలో సుమారుగా వందకు పైగా రకాలు ఉన్నాయి. ఇవి మూడు విస్తృత కేన్సర్లుగా వర్గీకరించబడ్డాయి. అవి ఘన (సాలిడ్) కేన్సర్లు, రక్త కేన్సర్లు, మిశ్రమ కేన్సర్లు. కేన్సర్ లక్షణాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఇవి ఒక వ్యక్తికి ఏ రకమైన కేన్సర్ ఉంది? అది ఎంత అభివృద్ధి చెందింది? అనే దానిపై ఆధారపడి ఉంటాయి. కేన్సర్ రావడానికి ఒకే ఒక్క కారణం లేదు. కానీ కొన్ని కారకాలు అభివృద్ధి చేసే అవకాశాన్ని పెంచుతాయి. అవి జన్యుకారకాలు, పొగాకు వినియోగం, అనారోగ్యకరమైన ఆహారం, శారీరక నిష్క్రియాత్మకత, పర్యావరణ కారకాలు, పోషకాహార లోపం, కొన్ని రకాల రేడియేషన్లు, కాలుష్యం లాంటివి ప్రధానమైనవి. ప్రపంచ వ్యాప్త మరణాలకు కేన్సర్ రెండవ అతి ప్రధాన కారణం. అంతర్జాతీయ కేన్సర్ పరిశోధనా ఏజెన్సీ గణాంకాల ప్రకారం 2022లో రెండు కోట్లు కొత్త కేన్సర్ కేసులు, 97 లక్షల మరణాలు సంభవించాయి. ఊపిరితిత్తుల కేన్సర్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణంగా సంభవించే క్యాన్సర్. ఇవి 25 లక్షలు కేసులుతో (12.4%) ప్రథమ స్థానంలోనూ, స్త్రీలలో రొమ్ము క్యాన్సర్లు 23 లక్షల (11.6%) కేసులుతో రెండవ స్థానంలో ఉన్నాయి. కొలొరెక్టల్ కేన్సర్ 19 లక్షల (9.6%) కేసులతోను, ప్రొస్టేట్ కేన్సర్ 15 లక్షల (7.3%) కేసులు, పొట్ట కేన్సర్ 9.7 లక్షల (4.9%) కేసులతో తరువాత స్థానాలలో ఉన్నాయి. పురుషులలో ప్రొస్టేట్, కొలొరెక్టల్ కేన్సర్లు సాధారణంగా సంభవించే కేన్సర్లలో రెండవ, మూడవ స్థానంలో ఉన్నాయి. 18 లక్షల (18.7%) మరణాలతో ఊపిరితిత్తుల క్యేన్సర్, కొలొరెక్టల్ కేన్సర్లతో 9 లక్షలు (9.3%), కాలేయ కేన్సర్లతో 7.6 లక్షలు (7.8%), బ్రెస్ట్ కేన్సర్లతో 6.7 లక్షలు (6.9%), పొట్ట కేన్సర్లతో 6.6 లక్షలు (6.8%) చనిపోయారు. మహిళలలో ప్రధాన కారణం రొమ్ము కేన్సర్ అయితే పురుషులలో ఊపిరితిత్తుల కేన్సరుగా ఉంది. 2023లో మన దేశంలో 14,96,972 కేన్సర్ కేసులు నమోదయ్యాయని నేషనల్ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. 2040 నాటికి భారతదేశంలో ఈ కేసులు రెట్టింపు అవుతాయని అంచనా. ప్రతి ఏడాది ఎనిమిది లక్షల కొత్త కేన్సర్ కేసులు నమోదవుతున్నాయి. వీటిలో నోరు, ఊపిరితిత్తులు, తల, మెడ కేన్సర్లతో సహా పొగాకు సంబంధిత కేన్సర్లు ప్రబలంగా ఉన్నాయి. ఈ కేన్సర్లు చాలా వరకు నివారించదగినవి. కేన్సర్ కేసుల పెరుగుదలకు చాలా మంది రోగులు స్టేజ్ 4 లో ఉండటం పేలవమైన ఫలితాలకు దారితీస్తుంది. వైవిధ్యమైన జనాభా, ఆరోగ్య సంరక్షణ అసమానతలు ఉన్న మన దేశంలో ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్సకు సమాన ప్రాప్యతను అందించడంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. సాధారణ స్క్రీనింగ్‌లు, ముందస్తుగా గుర్తించడం అనేది మనుగడ రేటును మెరుగుపరచడంలో సహాయపడే రెండు ప్రధాన అంశాలు. ప్రస్తుతం శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఎమ్ఆర్ఎన్ఎ టీకాలు లాంటి అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఏదేమైనా వివిధ రకాల కేన్సర్లను నివారించవచ్చు. విస్తృతమైన అవగాహన, సకాలంలో జోక్యం చేసుకోవడం ద్వారా కేన్సర్ భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. అన్నింటి కంటే ప్రధానమైంది కేన్సర్‌ను ముందుగా గుర్తించడం.

## కాలుష్యంపై కానరాని హామీ!



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్ఠాత్మకం కాబోతున్నాయి. పార్టీ నేతలు జైలుకు వెళ్లి రావడం, కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు ఈ నెల 5న జరుగబోతున్నాయి. అయితే బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధం గా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడం లేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశ రాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్‌కు దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశ రాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా, ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటు చూసినా కనిపించే వ్యర్థ పదార్థాలు. ఇవి కాకుండా కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేక మంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్ష సాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు ఉన్నా, లేకున్నా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెను సవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఇతర పార్టీల మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసినా, బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాల వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. ఒక్కసారి అధికారం ఇస్తే ఢిల్లీ రూపురేఖలను తాము మాత్రమే మార్చగలము అని చెప్తున్నారు. ఢిల్లీ తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న సమయంలో పొరుగునున్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేశ్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తంచేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది. దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికలలో ఏపార్టీ కూడా కాలుష్యంపై హామీ ఇవ్వకపోవడం, ఏ పార్టీ చూసినా కానీ ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు గాని కాలుష్యం లేని ఢిల్లీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com